FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :124 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ బుధవారం- 24 -డిసెంబర్ - 2025

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ



**ఏవోబీ సరిహద్దులో లొంగిపోయిన 22 మంది మావోలు**

**లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు**

**లొంగిపోయిన మావోయిస్టులపై రూ.2.18 కోట్ల రివార్డు**

ఢిల్లి : ఆంధ్ర ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులు పోలీసులకు ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఒక ఏకే-47, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మిగతా..2లో

# వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

**డిసెంబర్ 30, 31, జనవరి 1న ఈ-డిప్ టోకెన్లు ఉన్నవారికే దర్శనం**

**జనవరి 2 నుంచి 8 వరకు టోకెన్లు లేనివారికి సర్వదర్శనం**

**టోకెన్లు లేకున్నా తిరుమలకు రావొచ్చని స్పష్టం చేసిన టీటీడీ**



తిరుపతి : తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. దర్శనాల షెడ్యూల్‌పై ఆయన స్పష్టతనిస్తూ, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని కోరారు. డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ మూడు రోజుల్లో టోకెన్లు లేని వారికి దర్శనం ఉండదని, అయితే జనవరి 2 నుంచి 8 వరకు సర్వదర్శనం మిగతా..2లో

## ప్రజలకు ఉపయోగపడే పనులు రేవంత్ చేయడం లేదన్న కేటీఆర్



2

★ ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు

★ మీడియాకు లీకులిస్తూ ప్రజలు దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శ

★ సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపాటు

## అసెంబ్లీకి రాని కేసీఆర్ మీడియా సమావేశంలో

# ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

- ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ఆగ్రహం
- ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామన్న ఉపముఖ్యమంత్రి
- కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నాడని వ్యాఖ్య



హైదరాబాద్: రెండేళ్లుగా అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్ మీడియా సమావేశంలో మాత్రం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని అన్నారు. మిగతా..2లో

## 3 నెలలకోసారి

# వారి పనితీరుపై సమీక్షిస్తా



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం అన్ని విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో అన్ని శాఖల కార్యదర్శులకు కీలక సూచనలు చేశారు. గతంలో ఎనర్జీ, విద్య, ఇరిగేషన్, హెల్త్ వంటి ముఖ్య రంగాలకు స్పష్టమైన పాలసీలు లేకపోవడంతో అనేక సమస్యలు తలెత్తాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రెండేళ్లలోనే ప్రధాన విభాగాలకు అవసరమైన విధి విధానాలను రూపొందించినట్లు తెలిపారు. అధికారులు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రతి నెలా కార్యదర్శుల పనితీరును చీఫ్ సెక్రటరీ సమీక్షిస్తారని తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకోసారి తానే స్వయంగా అన్ని శాఖల కార్యదర్శుల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## పీయూష్ గోయల్‌తో

# పళనిస్వామి భేటీ



2

- మిత్రపక్షమైన అన్నాడీఎంకేతో సీట్లపై గోయల్ చర్చ
- భేటీలో పాల్గొన్న నైనార్ నాగేంద్రన్, డిప్యూటీ ఇన్‌ఛార్జిలు కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురళీధర్ మోహోల్

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

# భజరంగ్‌దళ్ కార్యకర్తల భారీ నిరసన

- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఢిల్లీలో భారీ నిరసన
- బంగ్లాదేశ్ హైకమిషనర్ కార్యాలయం వద్దకు పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు.



ఢిల్లి : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ , భజరంగ్‌దళ్ కార్యకర్తలు ఢిల్లీలో భారీ ఆందోళన చేపట్టారు. బంగ్లాదేశ్ హైకమిషన్ కార్యాలయం ఎదుట మంగళవారం వందలాది మంది కార్యకర్తలు చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను కట్టడి చేసేలా, కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట**

ఈ నిరసన సందర్భంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మిగతా..2లో

## రాహుల్‌ది 'భారత్ బద్‌నామ్ యాత్ర'

# ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తన

- జర్మనీలో కేంద్రంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- విదేశాల్లో భారత్‌ను అవమానిస్తున్నారని బీజేపీ మండిపాటు
- దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని ఆరోపణలు




ఢిల్లి : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్‌లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటోందని విమర్శించారు.

'సంస్థల స్వాధీనం- రాజ్యాంగానికి ముప్పు' మిగతా..2లో

## సత్తా ఉన్నవాళ్లు తక్కువగా

# మాట్లాడతారు




★ పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స

★ ప్రభుత్వం ఫెయిల్ అయిందని వ్యాఖ్య

★ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు

అమరావతి : మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స

# అభివృద్ధిలో అవగాహన లోపం...?

ముందుచూపులేని పాలనతో గోదావరిఖనిలో కూల్చివేతల కలకలం...

అనుమతులిచ్చి కూల్చివేతలెందుకు...గోదావరిఖనిలో అర్థంకాని అభివృద్ధి...

గోదావరిఖనిలో అభివృద్ధి పేరుతో అయోమయం

ముందుచూపులేని నిర్ణయాలతో రామగుండం ప్రజల్లో ఆగ్రహం...





చిన్న ప్రత్యేక ప్రతినిధి, (ఆకాంక్ష) : రామగుండం నియోజకవర్గం... ఉద్యమాలకు పెట్టింది పేరు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, నేటి తెలంగాణలోనూ పోరాటాల ఖిల్లాగా గుర్తింపు పొందిన ప్రాంతం. అటువంటి రామగుండం ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. అభివృద్ధి" పేరుతో జరుగుతున్న కూల్చివేతలు, కొంత మంది అధికారుల ముందుచూపులేని రాజకీయ జోక్యాలు, వాటికి వత్తాసు పలుకుతున్న కొంత మంది రక్షక బాటులు ఇవన్నీ కలసి రామగుండాన్ని అయోమయానికి నెట్టేస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకప్పుడు రామగుండం నోటిఫైడ్ ఏరియా. ఆ తర్వాత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమైక్య ఆంధ్రప్రదేశ్ కాలంలో మున్సిపాలిటీగా మారింది. తొలి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సోమవరపు సత్యనారాయణ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అప్పటివరకు ఇరుకు సందులు, వెలుతురు లేని వీధులు, అస్తవ్యస్త డ్రైనేజీతో ఉన్న ఈ ప్రాంతాన్ని ఆయన ప్రణాళికబద్ధంగా అభివృద్ధి దిశగా నడిపించారు. కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా,అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి నిధులు తీసుకొచ్చి రోడ్ల విస్తరణ, వీధి దీపాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించారు. ఇంజనీర్‌గా ఉన్న తన పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అధికారులను అప్రమత్తం చేసి, అభివృద్ధిని ప్రజలకు భారం కాకుండా ముందుకు తీసుకెళ్లారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మున్సిపల్ చైర్మన్‌గా, ఆ తర్వాత తెలంగాణలో ఆర్టీసీ చైర్మన్‌గా పనిచేశారు.అప్పటి అభివృద్ధి ఒక రీతిగా జరిగితే, నేటి అభివృద్ధి మరో రీతిగా మారిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. పరిజ్ఞానం లేని కొంత మంది నాయకులు, అవగాహన లేని ప్రజాప్రతినిధులు, ముందు చూపు లేని అధికారులు కలసి తీసుకుంటున్న నిర్ణయాలే నేటి సమస్యలకు మూలమని స్థానికులు విమర్శలు చేస్తున్నారు. అభివృద్ధి కావాలి...అది ఎంత వరకు, ఎలా చేయాలన్నది అధికారులు శాస్త్రీయంగా నిర్ణయించాలి. మిగతా..2లో

## పీపీపీపై కోటి సంతకాలు నిజమైతే నిర్ణయాన్ని

# పునఃసమీక్షిస్తాం

- పీపీపీ విధానంపై వైఎస్ జగన్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి
- పీపీపీ విధానంపై కోటి సంతకాలు చేశామనేది అవాస్తమన్న సత్యకుమార్, ఒకవేళ ఆత్మలు, ప్రేతాత్మలైనా సంతకాలు పెట్టాయేమో ఎవ్వేవా



అమరావతి : వైద్య కళాశాలల్లో పీపీపీ విధానంపై వైఎస్సార్సీపీ నాయకులు అవగాహన లేమితో మాట్లాడుతున్నారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. వైఎస్సార్సీపీ నేతలు పీపీపీ విధానంపై కోటి సంతకాలు చేశామంటున్నారనీ, అయితే రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు కూడా సంతకాలు చేయలేదన్నది వాస్తవమని మిగతా..2లో

ఆకాంక్ష
TGTEL/25/A1964



మొదటి పేజి తరువాయి

# అభివృద్ధిలో అవగాహన లోపం..?

కానీ ఇక్కడ ప్రజా ప్రతినిధులే అధికారులకు సూచనలు ఇస్తూ,ఇష్టానుసారంగా కూల్చివేతలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఒకసారి రోడ్లు వేసి,కొద్ది కాలానికే మళ్లీ అవే రోడ్లను కూల్చి వేయడం ప్రజలకు అర్థంకాని విషయంగా మారింది. ఇది అధికారుల ముందు చూపులేమా? లేక రాజకీయ జోక్యాల ఫలితమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అధికారులు ఇచ్చిన అనుమతులతోనే ప్రజలు కట్టడాలు నిర్మించుకున్నారు. డబ్బులు కట్టి పర్మిషన్లు తీసుకున్న తర్వాత, అదే అధికార యంత్రాంగం వచ్చి కూల్చి వేయడం ఏ న్యాయం? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు తమ జీవితపు పొదుపులు పెట్టి గూడు కట్టుకుంటే, అదే గూడు కూల్చి వేయడమేంటి? ఈ ప్రభుత్వానికి వారి పట్ల ఎందుకు వివక్ష?అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇక ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకున్న ప్రతిపక్షాలు కూడా రంగంలోకి దిగాయి. కానీ వారి ఆందోళనలకు కూడా స్పష్టత లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కూల్చివేతలు జరిగిన తర్వాత కాకుండా, జరగక ముందే ఏం జరుగుతుందో తెలుసుకుని, ముందే పోరాటం చేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. అసలు సమస్య కూల్చివేతల్లో కాదు. ముందు చూపు లేని కొంత మంది అధికారులు, అవగాహన లేని నాయకుల నిర్ణయాల్లోనే ఉందనే ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో కొంత మంది పోలీసు అధికారులు కూడా ఒకవైపు నిలబడి వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణలు రావడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోంది. రక్షక బటుల వ్యవస్థ ఏ వైపు తిరుగుతుందో అర్థం కాని స్థితి నెలకొంది. ప్రజల విశ్వాసం కోల్పోతే, ఏ పాలనైనా నిలబడదన్న సత్యాన్ని పాలకులు గుర్తించాల్సిన అవసరం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనా, గోదావరిఖని ప్రాంతంలో ఒకప్పుడు జరిగిన అభివృద్ధి ప్రజలకు ఆదర్శంగా నిలిచింది. నాటి నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుని, శాస్త్రీయ ప్రణాళికలతో, ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ ముందుకు సాగితే అభివృద్ధి నిజంగా ఫలిస్తుంది. లేకపోతే, ఇష్టానుసార నిర్ణయాలు, కూల్చి వేతల రాజకీయాలు ప్రజల శాపనార్థాలకు దారి తీసి, చరిత్రలో చెడు అధ్యాయంగా మిగిలిపోతాయన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పేరుతో నియంతృత్వ ధోరణులు ఈ సమాజంలో నిలవవన్న సత్యాన్ని ప్రతి నాయకుడు ఆత్మవిమర్శతో గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, అలాగే 14 ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయి. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.18 కోట్ల రివార్డు ఉంది. తాజా లొంగుబాటు ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీ ఎదురుదెబ్బ అని పోలీసు అధికారులు తెలిపారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్ట వంటి ప్రత్యేక దాడులను ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్లలో పలువురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతం కాగా, పెద్ద సంఖ్యలో మావోలు పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

క్యూలైన్ల ద్వారా దర్శించుకోవచ్చని తెలిపారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావొద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. దర్శనం లేనప్పటికీ, తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులను ఎవరూ అడ్డుకోరని భరోసా ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్ల అమ్మకాల వంటి ఘటనల నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. మంత్రుల సబ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో వ్యవహరించి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

# సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించవచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శించారు. పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. నల్గొండ జిల్లాలో కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి రెండేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా, ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో మాత్రమే జోరుగా ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు. మీడియాకు లీకులు ఇవ్వడం, నోటీసుల డ్రామాతో ప్రజల దృష్టిని వేరే దిశగా మళ్లించడం చేస్తున్నారని విమర్శించారు. నదీ జలాలపై రేవంత్ కు ఏమాత్రం అవగాహన లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటిందని... రేవంత్ కు దమ్ముంటే సహకారసంఘాల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకపోవడం వల్లే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని అన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు భజరంగ్‌దళ్ కార్యకర్తల భారీ నిరసన

ప్లకార్డులు చేతబట్టి వచ్చిన కార్యకర్తలు బారికేడ్లను తోసుకుంటూ హైకమిషన్ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ముందుగానే అప్రమత్తమైన పోలీసులు, బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లతో వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు పోలీసులు పెద్దఎత్తున పారామిలిటరీ బలగాలను మోహరించారు.

అక్కడ మైనార్టీల పరిస్థితికి నిదర్శనం!

భజరంగ్‌దళ్ నేతలు మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత అక్కడ హిందువులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ముఖ్యంగా ఈ నెల 18న హిందూ యువకుడు దీపూ చంద్రదాస్‌ను దుండగులు దారుణంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించిందని చెప్పారు. మైమెన్సింగ్‌లో జరిగిన ఈ ఘటనలో, మతదూషణ ఆరోపణలతో యువకుడిని కొట్టి చంపడమే కాకుండా, అతడి మృతదేహాన్ని తగలబెట్టారని పేర్కొన్నారు. ఇది అక్కడ మైనార్టీల పరిస్థితికి నిదర్శనమని వారు వ్యాఖ్యానించారు.

నినాదాలతో మార్మోగిన ప్రాంతం

బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం మైనార్టీలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని %ఎవూ% కార్యకర్తలు మండిపడ్డారు. హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రత కోసం భారత ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు. నిరసన సందర్భంగా "భారత్ మాతా కీ జై", "యూనుస్ సర్కార్ హెూష్‌లో రా", "హిందూ హత్య బంద్ కరో" వంటి నినాదాలతో ప్రాంతం మార్మోగింది.

భద్రత మరింత కట్టుదిట్టం

కొందరు నిరసనకారులు భావోద్వేగంతో మాట్లాడుతూ, "హిందువులు ప్రమాదంలో ఉన్నారు. ఇది రాముడు, కృష్ణుడు నడిచిన దేశం. ఇక్కడ మేమెవ్వరినీ హతమార్చం. కానీ మా సోదరీమణుల గౌరవం ప్రమాదంలో పడుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి తీవ్రంగా మారుతుందన్న అంచనాతో పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన పలువురు నాయకులను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. అనంతరం హైకమిషన్ పరిసరాల్లో అదనపు బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

దీపూ చంద్ర దాస్‌పై మూక దాడి

మరో మతానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో బంగ్లాదేశ్‌లోని మయమన్‌సింగ్ జిల్లాలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై గతవారం మూక దాడి జరిగింది. కొందరు దుండగులు అతన్ని తీవ్రంగా కొట్టారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం రహదారి పక్కన పడేశారు. మరికొందరు ఆ మృతదేహానికి నిప్పు అంటించడంతో ఆ రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ఘటనను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. మైనార్టీలను రక్షించేందుకు, చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరించేందుకు బంగ్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అమెరికా చట్టసభ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ మూక దాడి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని రాజా కృష్ణమూర్తి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ హింస తీవ్రంగా కలిచివేసిందని న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ సభ్యురాలు జెన్నిఫర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు.


# ఇండిగో... ఎవరి చేతగానితనమీ పతనం

భారతీయ విమాన ప్రయాణికులలో చాలామందికి ఒక విషయం మీద ఏకాభిప్రాయం ఉంది. ఇండిగో తన సామ్రాజ్యాన్ని ఆర్భాటాల మీద గానీ, ఆకర్షణీయమైన గిమ్మిక్స్ మీద గానీ నిర్మించలేదు. అది అత్యంత సులభమైన ఒకే ఒక్క పనిని అసాధారణ సమర్థతతో చేసింది. సమయానికి టేక్ ఆఫ్ కావడం, సమయానికి ల్యాండ్ కావడం. అదే భారతీయుల విశ్వాసాన్ని సంపాదించింది. రోజుకు సుమారు 2,300 విమానాలు, గడియారంలా నడిచే విధానం, దేశీయంగా 90కి పైగా, అంతర్జాతీయంగా 45 గమ్యస్థానాలకు రోజుకు సగం

# క్వాంటమ్ వ్యాలీగా అమరావతి – లక్ష మంది నిపుణుల తయారీ లక్ష్యం

వేలాది టెక్ విద్యార్థులతో సీఎం 'క్వాంటమ్ టాక్' – ప్రముఖ సంస్థల ప్రతినిధుల హాజరు

తిరుపతిలో స్పేస్ సిటీ : 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిందని, 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయన్నారు. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదని తెలిపారు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడిందని సీఎం అన్నారు. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయని, ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించిందని చంద్రబాబు వివరించారు. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోందని, విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయన్నారు. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోందని, తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించినట్లు చంద్రబాబు వివరించారు.



### టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో సీఎం 'క్వాంటమ్ టాక్'

'క్వాంటమ్ టాక్ బై సీఎం సీబీఎన్' : ఈ కార్యక్రమంలో ఏపీని క్వాంటమ్‌తో పాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నామని సీఎం అన్నారు. వచ్చే 20 ఏళ్లలో రాష్ట్రాభివృద్ధిపై ఇప్పుడే కార్యరూపం ఇస్తున్నామన్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ద్వారా ఒక ఎకో సిస్టమ్ తయారీ లక్ష్యమని, హరిత, పారిశ్రామిక విప్లవాల కంటే టెక్నాలజీతో సేవల రంగంలో విప్లవం సాధించామని పేర్కొన్నారు. అమరావతి నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటమ్ వ్యాలీగా ఉంటుందన్నారు. అనంతపురం, కడప ఎలక్ట్రానిక్స్ ఏరో స్పేస్ కేంద్రాలుగా ఉంటాయన్నారు. అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు మారబోతుందన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా సంస్కరణలతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామన్నారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ లాంటి సంస్కరణలతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నట్లు సీఎం వివరించారు. రూ.వంద కోట్లు నజరానా: క్వాంటం టెక్నాలజీ ద్వారా ఎవరైనా నోబుల్ ప్రైజ్ అందిపుచ్చుకుంటే వారికి వంద కోట్లు నజరానా ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వ్యక్తిగత ఔషధాలు, ప్రివెంటివ్, క్యురేటివ్ హెల్త్‌ను క్వాంటం అప్లికేషన్ల ద్వారా అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సామర్థ్యాలు, వేగం, కచ్చితత్వం లాంటివి క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఓ ట్రాన్స్‌ఫర్మేషనల్ ఛేంజ్ క్వాంటం ద్వారా సాధించేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ ను భారతీయులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఏ సాంకేతికత అయినా విప్లవమైనా ఏపీ సారథ్యం వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'ప్రస్తుతం అందరూ క్వాంటమ్ గురించే ఆలోచిస్తున్నారు. డీప్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. అమెరికాకు సిలికాన్ వ్యాలీ మాదిరిగానే భారత్‌కు క్వాంటమ్ వ్యాలీ. క్వాంటమ్ వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయులే, అందులో ఏపీ నుంచి వెళ్లిన వారే అధికంగా ఉన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో మనదేశం అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది.' – చంద్రబాబు, ముఖ్యమంత్రి కుటుంబానికి ఒక ఐటీ నిపుణుడు: సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్‌గా ఎదిగిందని, విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోందన్నారు. గతంలో ఐటీఈఎస్ లాంటి సేవలను వివిధ దేశాలకు ఇక్కడినుంచే అందించామన్నారు. ఇప్పుడు కూడా అలాగే ఇక్కడ నుంచే సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటవుతుందన్నారు. 30 ఏళ్ల క్రితం ప్రతి కుటుంబం నుంచి ఒక ఐటీ నిపుణుడు ఉండాలని పిలుపునిచ్చానని, ఆ విజన్‌కు ముందుకొచ్చారు, ఇవాళ వారంతా సంతోషంగా ఉన్నారన్నారు. విద్యార్థులతో వైసర్ , క్యూబిక్ సంస్థల ప్రతినిధులు: క్వాంటమ్ టాక్ కార్యక్రమంలో వైసర్ క్యూబిక్ సంస్థల ప్రతినిధులు, వేలాది మంది టెక్ విద్యార్థులు వర్చువల్ గా హాజరయ్యారు. ఐఐటీ చెన్నై, తిరుపతి డైరెక్టర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి క్వాంటమ్ టెక్నాలజీలో చేపట్టబోయే ప్రాజెక్టులను వైసర్, క్యూబిక్ సంస్థల ప్రతినిధులు విద్యార్థులతో పంచుకున్నారు. క్వాంటమ్ టెక్నాలజీతో భవిష్యత్తులో రాబోయే మార్పులను ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ఏర్పాటుకు వేగంగా చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. నేషనల్ క్వాంటమ్ మిషన్ తరపున ఏపీలోని ఇంజినీరింగ్ కళాశాలకు టీచింగ్ ల్యాబ్?ల ఏర్పాటులో తోడ్పాటు అందిస్తామని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి అభయ్ కరాందికార్ తెలిపారు.


# పీపీపీపై కోటి సంతకాలు నిజమైతే నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తాం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. సంకుచిత మనస్తత్వం వీడాలన్న మంత్రి: ఒకవేళ ఆత్మలు, ప్రేతాత్మలు రాష్ట్రంలో సంతకాలు పెట్టాయా అనే అనుమానం కలుగుతోందని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానం తెచ్చింది వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాదా? అంటూ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని చంద్రబాబు రద్దు చేయలేదని గుర్తు చేశారు. మంచిని మంచిగా చూడాలనీ, వైఎస్సార్సీపీ నాయకులు సంకుచిత మనస్తత్వం వీడాలని పిలుపునిచ్చారు.

### పీపీపీ విధానంపై కోటి సంతకాలు నిజమైతే నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తాం: మంత్రి సత్యకుమార్

వసతిగృహ భవనం ప్రారంభం: విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో బాలికల నూతన వసతిగృహ భవనాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, యార్లగడ్డ వెంకటరావు, కలెక్టర్ లక్ష్మీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ సభ్యసమాజం తల దించుకునేలా వైఎస్సార్సీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. "వైద్య కళాశాలల్లో పీపీపీ విధానంపై వైఎస్సార్సీపీ నాయకులు అవగాహన లేమితో మాట్లాడుతున్నారు. పీపీపీ విధానంపై కోటి సంతకాలు చేశామంటున్నారు. కానీ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు కూడా సంతకాలు చేయలేదన్నది వాస్తవం. మంచిని మంచిగా చూడాలి. వైఎస్సార్సీపీ నాయకులు సంకుచిత మనస్తత్వాన్ని వీడాలి"–సత్యకుమార్,మంత్రి పాలాభిషేకాలు, రప్పా రప్పా అంటూ వైఎస్సార్సీపీ నాయకులు జంతు బలులు ఇచ్చి రక్తాభిషేకం చేస్తున్నారని చెప్పారు. పీపీపీ విధానంపై కోటి సంతకాలు నిజమైతే తాము నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తామని సవాల్ విసిరారు. సుపరిపాలన యాత్రలో 5 లక్షల మందిని అడిగామనీ, ఎవ్వరూ సంతకం పెట్టలేదని చెప్పారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోమారు గుర్తు చేశారు. పీపీపీ విధానంలో ఎవరైనా టెండర్లు వేస్తే వారిని జైలుకు పంపిస్తామనీ, అదే విధంగా గుత్తేదారులను వైఎస్సార్సీపీ నేతలు బెదిరించడం ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ఉందా? అని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. ఇలాంటి వాదనకు ఎక్కడైనా స్థానం ఉంటుందా? అని నిలదీశారు. వైఎస్సార్సీపీ నేతల తీరు ఎంత దుర్మార్గంగా ఉంటోందో ప్రజలంతా ఆలోచించాలని విజయవాడలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కోరారు. వైఎస్సార్సీపీ పై అసహనం వ్యక్తం చేసిన కొలుసు: కేవలం దురుద్దేశ్యం, వ్యక్తిగత భావనతో తన హయాంలో సోలార్ టెండర్లు రద్దు చేసిన మాజీ సీఎం జగన్మోహన్?రెడ్డి రాష్ట్రంపై తొమ్మిది వేల కోట్ల రూపాయల నష్టం భారంగా వేశారని విమర్శించారు. జగన్‌కు ఆ పార్టీకి వ్యక్తిగత స్వార్థ రాజకీయం తప్పిస్తే రాష్ట్రం ముఖ్యం కాదని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నేతల ఆలోచన లక్ష్యం రాష్ట్రానికి పెట్టుబడులు అడ్డుకోవడంగా కనిపిస్తోందని అన్నారు. యావత్తు దేశం ఏపీ వైపు చూస్తోందనే భావనతో దురుద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారనీ, కానీ కూటమి ప్రభుత్వం వారి ఎత్తుగడలను కొనసాగనీయదని స్పష్టం చేశారు. ఎన్నికల నాటికి ఇప్పుడున్న విద్యుత్తు ఛార్జీలను యూనిట్‌కు రూపాయి 20 పైసల వరకు తగ్గించాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారని చెప్పారు. వైద్యకళాశాలల నిర్మాణాలు, నిర్వహణను పీపీపీ విధానంలో చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వైఎస్సార్సీపీ నేతల విమర్శలు శోచనీయమన్నారు. తన ప్రభుత్వ హయాంలో 8,500 కోట్ల రూపాయల ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని జగన్?పై విరుచుకుపడ్డారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన జలజీవన్ మిషన్, అమృత్ వంటి పథకాలకూ తగినన్ని నిధులు తీసుకురాలేకపోయారని విమర్శించారు. 15 శాతం అదనంగా వైద్య సీట్లు: పీపీపీ అంటే తెలియని తనం, అవగాహన రాహిత్యంతో ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందంటూ ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పీపీపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్నదేనని చెప్పారు. దీనివల్ల రాష్ట్ర విద్యార్థులకు 15 శాతం అదనంగా వైద్య సీట్లు వస్తాయనే కడుపు మంటతోనే విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్సీపీకి ఘాటుగా బదులిచ్చారు.



# రాహుల్‌ది 'భారత్ బద్‌నామ్ యాత్ర'- ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తన

మొదటి పేజి తరువాయి

భారత్‌లో సంస్థలన్నీ బీజేపీ ఆధీనంలోకి వెళ్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఈడీ, సీబీఐలు ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెడుతున్నాయని, అధికార పార్టీ నేతలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యాపారులు కాంగ్రెస్‌కు మద్దతిస్తే బెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు.

### 'వోట్ థెఫ్ట్ జరిగింది' అంటూ సంచలన వ్యాఖ్యలు

వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. హరియాణా ఎన్నికల్లో తాము గెలిచామని, మహారాష్ట్ర ఎన్నికలు న్యాయంగా జరగలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి పేరు పలుమార్లు నమోదైనట్లు ఆధారాలు చూపించినా ఎన్నికల కమిషన్ స్పందించలేదన్నారు. హరియాణాలో ఒక బ్రెజిలియన్ మహిళ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో ఉందని ఉదాహరణగా పేర్కొన్నారు.

విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని బీజేపీ విమర్శ

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, విదేశీ



పర్యటనలు అంటే భారత్‌ను విమర్శించడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందన్నారు. భారత్‌ను అవమానించడం, చైనాకు పరోక్షంగా మద్దతివ్వడం కాంగ్రెస్ నేతల స్వభావమని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.

### మోడ్రన్ డే గెబ్బెల్స్ అంటూ సీఆర్ కేశవన్ ఘాటు వ్యాఖ్యలు

బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ మరింత తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని 'మోడ్రన్ డే గెబ్బెల్స్'గా అభివర్ణించిన ఆయన, భారత్‌ను అంతర్జాతీయంగా దూషించడం రాహుల్? లక్ష్యమన్నారు. జార్జ్ సోరోస్ మాటలను అనుకరిస్తూ దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌ను లీడర్ ఆఫ్ ప్రొపగాండాగా పేర్కొన్న ఆయన, విదేశీ పర్యటనలను 'భారత్ బద్‌నామ్ యాత్ర'గా ఎద్దేవా చేశారు.

### ప్రతిపక్ష నేత కాదు- దేశ వ్యతిరేక నేత: శోభా కరంద్లాజే

కేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రతిపక్ష నేత కాదని, దేశ వ్యతిరేక నేత అని విమర్శించారు. విదేశాలకు వెళ్లి భారత్‌పై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఓ పార్టీకి అగ్రనేతగా ఉన్నప్పటికీ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

### మదీ పాలనలో భారత్ ఎదుగుదల- బీజేపీ

గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో బలమైన దేశంగా ఎదిగిందని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. స్వయం సమృద్ధి సాధించిన భారత్‌ను చూసి రాహుల్ గాంధీ తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. ప్రజల మద్దతుతో బీజేపీ వరుసగా విజయం సాధిస్తుండటమే రాహుల్ విమర్శలకు కారణమన్నారు.

# పీయూష్ గోయల్‌తో పళనిస్వామి భేటీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : అవినీతి డీఎంకే పాలనలో తమిళనాడు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని బీజేపీ సీనియర్ నేత పీయూష్ గోయల్ ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్?గా నియమితులయ్యాక తొలిసారి వచ్చిన ఆయన, మిత్రపక్షమైన అన్నాడీఎంకేతో సీట్లపై చర్చించారు. మంగళవారం చెన్నైకి చేరుకున్న ఆయన ఆ పార్టీ చీఫ్? ఎడప్పాడి పళనిస్వామితో సీట్ల సర్దుబాటుపై చర్చించారు. ఆయనతో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్?, డిప్యూటీ ఇన్‌ఛార్జిలు కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురళీధర్ మోహెూల్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం తమిళనాడు గవర్నర్? ఆర్? ఎన్? రవితో సమావేశం కానున్నారు. "తమిళనాడు ఎన్డీఏ నేత, అన్నాడీఎంకే చీఫ్? పళనిస్వామిని కలవడం ఆనందంగా ఉంది. ప్రధాని మోదీ నేతృత్వంలో 2026లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఇరు పార్టీల నేతలు కలిసి చర్చించాం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తాం. వచ్చే మూడు నెలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించాం. తమిళనాడు మహిళలు, రైతులు, యువత, మత్స్యకారులు, పరిశ్రమలను అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం చాలా ముఖ్యం. అన్నాడీఎంకే, బీజేపీతో పాటు ఎన్డీఏలోని పార్టీలన్నీ కలిసి తమిళనాడు అభివృద్ధి కోసం పాటుపడతాం."

### పీయూష్ గోయల్?, బీజేపీ తమిళనాడు ఇంఛార్జ్?

"చాలా రోజులు తర్వాత కేంద్ర మంత్రి పీయూష్? గోయల్?ను కలిశాను. బీజేపీ, అన్నాడీఎంకే సహా ఇతర ఎన్డీఏ పక్షాలు వచ్చే ఎన్నికలను ఎలా ఎదుర్కొనాలనే అశంపై చర్చించాం. ఈరోజు తొలిదశ చర్చలు జరిపాం. డీఎంకే పరిపాలను ప్రజలు అలసిపోయారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కలిసి పోరాడి డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం."



### ఎడప్పాడి పళనిస్వామి అన్నాడీఎంకే చీఫ్?

కాగా, వచ్చే ఎన్నికల్లో బీజేపీ దాదాపు 30 స్థానాలు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన దానికంటే 10 స్థానాలు ఎక్కువగా ఆశిస్తోంది. ఈసారి ఎక్కువ సీట్లు అడుగుతున్నారా అని ఆ పార్టీ నేత వానంతి శ్రీనివాసన్?ను ప్రశ్నించగా, దీనిపై అంతిమ నిర్ణయం హై కమాండ్ తీసుకుంటుందని ఆమె చెప్పారు. తాము కేవలం ప్రతిపాదనలు మాత్రమే పంపుతామని, అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు నెలలే సమయం ఉన్నందున ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ఇన్‌ఛార్జి, డిప్యూటీ ఇన్‌ఛార్జిలను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇటీవలె ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం ఇన్‌ఛార్జిగా కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, డిప్యూటీ ఇన్‌ఛార్జిలు కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురళీధర్ మోహెూల్‌ను నియమించారు. తమిళనాడు బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్?గా నియమించాక పీయూశ్ గోయల్?కు ఇదే తొలి పర్యటన. కాగా, తమిళనాడు ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది మే 10తో ముగియనుంది. ఇప్పటికే తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ మధ్య పొత్తు కుదిరింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. వచ్చే ఏడాది తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే అధ్యక్షుడు పళనిస్వామి నేతృత్వంలో పనిచేస్తామని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటించారు. కొన్ని అంశాల్లో అన్నాడీఎంకే వైఖరి భిన్నంగా ఉన్నా చర్చల ద్వారా కనీస ఉమ్మడి ప్రణాళిక రూపొందించుకుని ముందుకెళ్తామని తెలిపారు. అధికారం, సీట్ల పంపకాలపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆ సమయంలో షా వివరించారు. 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీచేసినా 2023లో తెగదెంపులు చేసుకున్నాయి. మళ్లీ ఇప్పుడు కలిసి సాగేందుకు సిద్ధమయ్యాయి. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాకముందే కొద్దిరోజుల ముందు ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నాగేంద్రన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏప్రిల్ 10న రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయని ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## ఊహాజనిత భయాలు ద్వంద్వ ప్రమాణాలు

విశాఖపట్నంలో గూగుల్ నిర్మించతలపెట్టిన డేటా హబ్ గురించి అక్టోబర్ 30న ప్రచురితమైన నా వ్యాసంపై నవంబర్ 19 సంచికలో గుత్తా రోహిత్ విమర్శ రాశారు. తదనంతరం డిసెంబరు 2, 16వ తేదీ సంచికల్లోనూ చర్చ కొనసాగింది. 'చైనాలో వేల సంఖ్యలో డేటా సెంటర్లు ఏమీ లేవు. అక్కడ సాధారణ డేటా సెంటర్లు 449, ఏఐ డేటా సెంటర్లు వంద దాకా ఉన్నాయి. అమెరికాలో ఏఐ డేటా సెంటర్లు పదుల సంఖ్యలోనే (20%-%30మధ్యలో) ఉన్నాయి' అంటున్నారు గుత్తారోహిత్ తన వ్యాసంలో. ఇంతకంటే అవాస్తవాలు ఏమైనా ఉంటాయా? 55 వేల మెగావాట్ల డేటా సామర్థ్యంతో అమెరికాలో డేటా సెంటర్లున్నాయి. చైనా తమ దేశంలోని ప్రైవేటు కంపెనీలకు లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు, రాయితీలు ఇచ్చి మరీ 35 వేల మెగావాట్ల డేటా సామర్థ్యంతో డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తోంది. ఏఐ ఆధారిత డేటా సెంటర్ల సాంకేతికతలో, విస్తృతిలో ప్రపంచంలో అగ్రస్థానం కోసం నువ్వా, నేనా అన్నట్టుగా ఈ దేశాలు పోటీ పడుతున్నాయి. అయినా వీటిని తక్కువగా చూపించి విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణంతో ఏదో ఉపద్రవం సంభవిస్తుందనే భావన కలుగజేయటానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారో తెలియదు. ఏఐ ఆధారిత డేటా సెంటర్లతో సహా, డేటా సెంటర్లన్నీ ఒక దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగమే. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పునాదిపైనే ఆధునిక ప్రపంచం అనుసంధానమవుతుంది. అది హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, నెట్‌వర్క్ సేవల కలయిక. ఈ కలయిక డేటా ప్రవాహం కొనసాగేలా, ఆర్థిక కార్యకలాపాలు బలోపేతమయ్యేలా, డిజిటల్ సేవలు వేగంగా అందేలా చూస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ భద్రత కూడా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగమే. ఈ సమాహారంలోని ప్రతి విభాగంపై స్వావలంబన ఉంటేనే ఏ దేశమైనా ప్రగతిపథంలో పురోగమిస్తుంది. ఈ ప్రాథమిక విషయం తెలియకపోతే చర్చ 'ఒక ఏనుగును ఆరుగురు అంధులు వర్ణించిన తీరు'గా సాగుతుంది. ప్రపంచంలో పది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో నాలుగో స్థానంలో ఉన్న భారతదేశం... అమెరికా, చైనాల తర్వాత మూడో అతిపెద్ద డిజిటలైజ్డ్ దేశంగా ఉంది. అంతేకాకుండా కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధిపత్యం కోసం జరుగుతున్న పోటీలో భారతదేశం కూడా ఉందని ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ తాజా నివేదిక తెలిపింది. ప్రపంచస్థాయి ఏఐ దేశంగా ఆవిర్భవించటానికి కావలసిన పెట్టుబడుల అవసరాన్ని గుర్తు చేస్తూ, ఏఐ పరిశోధనలో భారతదేశం 11వ స్థానంలో, మౌలిక సదుపాయాలలో 16వ స్థానంలో ఉందని 'స్టేట్ ఆఫ్ ఇండియాస్ డిజిటల్ ఎకానమీ%-%2025' అనే విషయంపైన ప్రాసెస్ సెంటర్ ఫర్ ఇంటర్నెట్ అండ్ డిజిటల్ ఎకానమీ తయారు చేసిన నివేదిక వెల్లడించింది. డేటా సెంటర్ల సామర్థ్యం విషయానికే పరిమితమై చూసినప్పుడు%-% ప్రపంచ డేటాలో 20శాతం ఉత్పత్తి చేస్తున్న భారతదేశం ప్రస్తుతం ప్రపంచ డేటా సెంటర్ సామర్థ్యంలో కేవలం 3శాతం వాటాను మాత్రమే కలిగివుంది. ఒక అంచనా ప్రకారం భారతదేశంలో డేటా సెంటర్ల సంఖ్య 277, సామర్థ్యం 1500 మెగావాట్లకు అటుఇటుగా ఉంది. భారతదేశ డేటా సెంటర్ మార్కెట్‌లో ముంబై తిరుగులేని ఆధిపత్యాన్ని కలిగివుంది. దేశంలోని మొత్తం డేటా సెంటర్ సామర్థ్యంలో 52 శాతం ముంబైలో ఉంది. ఆ తరువాత 21 శాతంతో చెన్నై రెండవ స్థానంలో ఉంది. భారతదేశ సిలికాన్ వ్యాలీ అని పిలిచే బెంగళూరు, హైదరాబాద్ వంటి టెక్ హబ్‌లు ఒక్కొక్కటీ 7 శాతం వాటాను కలిగివున్నాయి. ఢిల్లీ కేవలం తొమ్మిది శాతం మాత్రమే కలిగివుండగా, పూణే, కోల్‌కతా వరుసగా ఏడు శాతం, ఆరు శాతం వాటాను కలిగివున్నాయి. ఆసియాలో అతిపెద్ద రేటింగ్%-%4 డేటా సెంటర్ కంపెనీ అయిన %ఫ్రీమీశ్రీ% తన డేటా సెంటర్స్‌ను హైదరాబాద్ సమీపంలోని చందన్‌వెల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లోని 40 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నది. 600 మెగావాట్లకు పైగా ఐటీ లోడ్‌కు ఇది మద్దతు ఇస్తుంది. హైపర్‌స్కేల్, ఎంటర్‌ప్రైజ్ డేటా అవసరాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుంది. %ఫ్రీమీశ్రీ% డేటా సెంటర్ అధిక%-%సాంద్రత, అల్ట్రా%-%హై%-%డెన్సిటీ వర్క్‌లోడ్‌లను నిర్వహించడానికి రూపొందిన ఏఐ%-%రెడీ, ఇంటర్ కనెక్టెడ్ భవనాలను కలిగి ఉంటుంది. ఇదే కాకుండా అదానీ డేటా సెంటర్ కూడా ఇక్కడ వస్తోంది. అయినా హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ తరహాలో విద్యుత్ కొరత, నీటి ఎద్దడి వస్తుందనే విమర్శ మచ్చుకు కూడా కనపడదు. ఇదిలా ఉండగా దేశంలోని డేటా సెంటర్ల సామర్థ్యం 2030 కల్లా తొమ్మిది గిగావాట్లకి పెంచడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఐటీ పరిశ్రమల స్థాపనలో అగ్రస్థానంలో ఉన్న కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలు గూగుల్ డేటా సెంటర్ తమ రాష్ట్రాలకు రానందుకు కారాలు మిరియాలు నూరుతున్నాయి. అయినా ఇప్పటివరకు ఎటువంటి ఐటీ పరిశ్రమా లేని ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ స్థాపనపై కొందరు కత్తులు దూస్తున్నారు. రాష్ట్రంలో 13,488 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. మరెన్నో ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. దేశంలోని డేటా సెంటర్ల సామర్థ్యంలో సగానికి మించివున్న మహారాష్ట్ర ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక విద్యుత్తు (13,600 మెగావాట్లు)కు ఇది దాదాపు సమానం. అంతేకాకుండా మహారాష్ట్ర నేటి ఆంధ్రప్రదేశ్ కంటే జనాభాలో దాదాపు రెండున్నర రెట్లు, విస్తీర్ణంలో రెండు రెట్లు పెద్దది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్న డేటా సెంటర్లతో విద్యుత్తు సంక్షోభం వస్తుందని భయాందోళనలు రేకెత్తించటంలో అర్థం లేదు. అలాగే నీటి వినియోగంపై కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. దేశంలో 73 శాతం దాకా డేటా సెంటర్లు ఉన్న ముంబయి, చెన్నై నగరాలు నీటి కొరతతో ఉన్నాయి. డేటా సెంటర్లకు నీటి అవసరాలు గణనీయంగా ఉంటాయనేది నిజమే. కానీ నీటి వినియోగాన్ని, తద్వారా విద్యుత్తు వినియోగాన్ని తగ్గించే సాంకేతికతలైన లిక్విడ్ కూలింగ్ పద్ధతితో పాటు,

# బెదిరింపులతో ఆకాంక్షను నిశ్శబ్దం చేయగలమని భావిస్తే అది వారి అవివేకానికి నిదర్శనం...

## ఎవరి స్వలాభం కోసం పని చేయని పత్రిక "తొలి ఆకాంక్ష"...

TGTEL/25/A1964 తొలి ఆకాంక్ష తెలుగు సంచలన దిన పత్రిక

"తొలి ఆకాంక్ష" దినపత్రిక ఎవరి స్వలాభం కోసం, ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసే పత్రిక కాదు. ఉన్నది ఉన్నట్లుగా ప్రజా సమస్యలను అక్షర రూపంలో తీర్చిదిద్దుతూ, నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడమే ఆకాంక్ష దినపత్రిక యొక్క ధ్యేయం. ఎవరి తాటాకు చప్పట్లకు భయపడే పరిస్థితి గానీ, అలాంటి వ్యక్తిత్వం గానీ ఆకాంక్షకు లేదు.ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించడం, తప్పులను ఎండగట్టడం జర్నలిజం యొక్క మూల సూత్రం. ఆ సూత్రాన్ని ఆచరిస్తూనే ఆకాంక్ష దినపత్రిక ముందుకు సాగుతోంది. ఎవ్వరెన్ని కుట్రలు చేసినా, ఎన్ని బెదిరింపులు ఎదురైనా, వాటిని న్యాయపరంగా ఎదుర్కొనే ధైర్యం, సిద్ధత ఆకాంక్షకు ఉంది. అక్రమ మార్గాల్లో లక్షల రూపాయలను కూడబెట్టుతూ, తమ వద్ద పనిచేసే వారికి సైతం ఇతర విభాగాల నుంచి జీతాలు ఇప్పిస్తూ స్వలాభాన్ని పెంచుకుంటున్న నాయకుల అసలు గుట్టును ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకురావడానికి తొలి ఆకాంక్ష దినపత్రిక సిద్ధమవుతోంది.మంచి జరిగితే మంచి అని చెప్పడం, చెడు జరిగితే చెడు అని చెప్పడం పత్రిక బాధ్యత. ఆ మాటలు నచ్చకపోతే, ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన బాధ్యత ఆయా వ్యక్తులదే. అంతేకాని, జర్నలిస్టులను బెదిరించడం, భయపెట్టాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. బెదిరింపులతో ఆకాంక్షను నిశ్శబ్దం చేయగలమని భావిస్తే, అది వారి అవివేకానికి నిదర్శనం మాత్రమే.ఆకాంక్ష దినపత్రిక కేవలం వార్తల రూపంలో వార్తను మాత్రమే అందిస్తుంది. ఎలాంటి వ్యక్తిగత దురుద్దేశాలు లేకుండా, ప్రజలకు నిజాన్ని తెలియజేయడమే మా లక్ష్యం. అక్రమ సంపాదన ఎంత పెద్దదైనా, అధికార బలం ఎంత ఉన్నా, సత్యం ముందు అవి నిలవలేవు. బెదిరింపులకు భయపడాల్సిన అవసరం ఆకాంక్షకు ఎప్పటికీ లేదు. ఇప్పటికైనా బెదిరింపుల మార్గాన్ని విడిచిపెట్టి, ప్రజల కోసం పనిచేసే దిశగా ఆలోచిస్తే, అదే వారి భవిష్యత్తుకు బంగారు బాటగా మారుతుంది. అధికారమనేది శాశ్వతం కాదు. కానీ జర్నలిజం అనేది జీవితాంతం నిలిచే బాధ్యత. ఈ నిజాన్ని గుర్తు పెట్టుకుంటేనే రాజకీయంగా, సామాజికంగా ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుంది. ఆకాంక్ష దినపత్రిక సత్యానికి, ప్రజల పక్షాన నిలిచే తన పాత్రను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలదు. ఇది మా స్పష్టమైన మాట.

# ఆర్థిక సంస్కరణల పితామహుడు



రాజనీతిజ్ఞుడిగా, బహుభాషా కోవిదుడిగా, రచయితగా, అపర చాణక్యుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సంస్కరణల సృష్టికర్తగా పేరుగాంచిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు భారత ఖ్యాతిని ఇనుమడింపజేశారు. కేంద్రమంత్రి, ముఖ్యమంత్రిగానే కాకుండా, ప్రధానిగా కూడా సేవలందించిన పీవీ సరికొత్త చరిత్ర లిఖించారు. భారత్‌ను ఆర్థికమాంద్యం నుంచి తప్పించేందుకు ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన ఆయన దేశ రాజకీయాల్లో చెరగని ముద్రవేశారు. నిరాడంబరుడైన ఆయన గొప్ప రాజకీయ దురంధరుడు. తన చాణక్యనీతితో దేశాన్ని ఐదేండ్లు పాలించిన ఆయన స్థితప్రజ్ఞత గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే. పీవీ నరసింహారావు పూర్తి పేరు పాములపర్తి వెంకటనర్సింహారావు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలం లక్నేపల్లిలో సీతారామారావు, రుక్మిణి దేవి దంపతులకు 1921 జూన్ 28న ఆయన జన్మించారు. అయితే, కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామస్థులైన పాములపర్తి రంగారావు, రత్న బాయి దంపతులు ఆయనను దత్తత తీసుకున్నారు. దీంతో ఆయన పేరులో పాములపర్తి వచ్చిచేరింది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసిన పీవీ.. డిగ్రీ చదివేందుకు ఉస్మానియా యూనివర్సిటీలో చేరారు. ఆ సమయంలో నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నందుకు ఆయన ఓయూ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాత నాగ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ పూర్తిచేశారు. బ్రిటిష్ వలసవాదానికి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన గొప్ప విప్లవకారుడు పీవీ. 1944లో వరంగల్ వేదికగా కాకతీయ పత్రికను స్థాపించిన ఆయన 1946- 1955 వరకు ఆ పత్రిక సంపాదకులుగా వ్యవహరించారు. కాకతీయ పత్రికలో ప్రచురితమైన గొల్ల రామవ్వ కథ, అబల జీవితం, నీలి రంగు పట్టుచీర, మంగయ్య అదృష్టం లాంటి రచనలు అప్పటి సామాజిక జీవనానికి అద్దం పట్టాయి. పీవీ రచించిన ఆర్తగీతికలు కూడా కాకతీయ పత్రికలో ప్రచురితమయ్యాయి. పీవీ ఆత్మ కథ 'లోపలి మనిషి'లో భారతదేశ చరిత్ర, హైదరాబాద్ సంస్థానానికి సంబంధించిన విశిష్ట అంశాలను ప్రస్తావించారు. 1952లో పీవీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలిసారి శాసనసభ ఎన్నికల్లో పోటీచేసిన ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. 1957లో మంథని ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారి అసెంబ్లీలో అడుగిడారు. అపర మేధావి అయిన పీవీ 1962 తొలిసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టి జన్మభూమికి ఎనలేని సేవ చేశారు. 1969 తొలి దశ ఉద్యమం తర్వాత తెలంగాణకు చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయాల్సి వచ్చింది. దీంతో వివాదరహితుడైన పీవీని ఆ పదవి వరించింది. ఈ క్రమంలో 1971 సెప్టెంబర్ నుంచి 1973 జనవరి వరకు ఉమ్మడి ఏపీ సీఎంగా సేవలందించిన ఆయన భూ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పీవీని తెలంగాణ పక్షపాతి అని ఆంధ్ర నాయకులు ఆరోపించినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఆయన ఎక్కడా తగ్గలేదు. అదే సమయంలో 'జై ఆంధ్ర' ఉద్యమం కూడా జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో పీవీ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత సుమారు రెండు దశాబ్దాలకు 1991 జూన్ 21న దేశ ప్రధానిగా పీవీ బాధ్యతలు చేపట్టారు. ప్రధానిగా ఆయన ప్రమాణం చేసే నాటికి భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన పలు సంస్కరణలు తీసుకొచ్చి భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు. ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌పై పీవీ విశ్వాసముంచారు. మునిగిపోయే నావ లాంటి మైనారిటీ సర్కార్‌ను ఐదేండ్లు విజయవంతంగా నడిపిన పీవీ వినూత్న విధానాలతో కొత్త శకానికి నాంది పలికారు. భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన ఆయన తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహించడం, స్థానిక వ్యాపారాలను క్రమబద్ధీకరించడం, మూలధన మార్కెట్‌ను సంస్కరించడం, ద్రవ్యలోటు తగ్గించడం వంటి కార్యక్రమాలను పీవీ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. తద్వారా ఆర్థిక వ్యవస్థ పుంజుకొని దేశం ప్రగతి పథంలోకి దూసుకెళ్లింది. పీవీ అనుసరించిన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల ఫలితంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ నిలిచింది. అందుకే పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా అభివర్ణిస్తారు. ఆర్థిక సంస్కరణలే కాకుండా పీవీ మరికొన్ని ఘనతలను సాధించారు. దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడిస్తున్న పంజాబ్ తీవ్రవాదాన్ని అణచివేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. 1998లో వాజపేయ్ ప్రభుత్వం చేపట్టిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలుపెట్టింది పీవీ సర్కారే. మానవ వనరుల శాఖకు ఆద్యుడు కూడా పీవీనే. విద్యాభివృద్ధికి పీవీ బాటలు వేశారు. ఇక దౌత్యపరంగా పీవీ సర్కార్ సరికొత్త శకానికి తెరతీసింది. ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలను కొనసాగించింది. తీవ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్న విషయాన్ని బయటపెట్టి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగేలా చేసింది. ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలను కొనసాగించింది. ఇలా భారత బాగు కోసం అహర్నిశలు శ్రమించిన పీవీ కీర్తిప్రతిష్టలు ఎప్పటికీ రీవీగా నిలిచి ఉంటాయి.

# బాస మరిచిన కాంగ్రెస్.. మోసం చేసిన రోజు



2009, డిసెంబర్ 23 తెలంగాణకొక దుర్దినం. స్వరాష్ట్ర సాధనోద్యమకారుల కండ్లల్లో ఆనందం ఆవిరైన రోజు. వందల మంది యువత బలిదానాలకు కారణమైన మరణ శాసనాన్ని కాంగ్రెస్ లిఖించిన రోజు. కేంద్రం నోటి వెంట తెలంగాణ ప్రకటన వెలువడిన డిసెంబర్ 9 విజయ్ దివస్ కానీ, రెండు వారాలకే ఆ ప్రకటనను వెనక్కి తీసుకొని తెలంగాణకు వెన్నుపోటు పొడిచిన డిసెంబర్ 23 కాంగ్రెస్ ధోకా దివస్. అది నేడే. ఆరు దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తొలిసారి 2009, డిసెంబర్ 9న కేంద్రం సాధికారికంగా తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేసింది. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బహు ముఖాలుగా సాగిన పోరాటం, ఆమరణ నిరాహార దీక్ష, ముక్కోటి గొంతుకలు ఒక్కటైన విస్ఫోటనం, త్యాగాలు, బలిదానాలు ఒకటా రెండా ఎన్నో ఉద్వేగభరిత సన్నివేశాలు ఆ ప్రకటనకు నేపథ్యమై, అనివార్యమై నిలిచాయి. ఆ రోజు తెలంగాణకు పండుగ రోజు. వ్యతిరేక శక్తులకు మాత్రం కడుపు మండిన రోజు. శత్రుమూకలన్నీ ఒక్కటై కత్తులు దూసిన రోజు. డిసెంబర్ 10 తెల్లారేసరికి దృశ్యం మారిపోయింది. తెలంగాణకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చిన ప్రతిపక్ష నేత చంద్రబాబు మడమతిప్పి, మాట తప్పి తెలంగాణ ఏర్పాటు ప్రకటనను వ్యతిరేకించారు. ఆంధ్ర ప్రజాప్రతినిధులు పదవులకు రాజీనామాలు చేశారు. అంతవరకూ తెలంగాణపై కపట ప్రేమ ఒలకబోసిన కాంగ్రెస్, టీడీపీలు ముసుగులు తొలగించి ఒక్కటై సమైక్యాంధ్ర నినాదం పూరించాయి. విజయవాడ బంద్ జరిగింది. అంతవరకూ లేని ప్రత్యేక రాయలసీమ పోరాటం కర్నూల్‌లో ప్రారంభమైంది. కేసీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. డిసెంబర్ 11న కేంద్ర హోంశాఖ కార్యదర్శి జీకే పిళ్ళై హైదరాబాద్ తెలంగాణదేనని ప్రకటించారు. ఇంకేముంది తెలంగాణ వ్యతిరేకశక్తుల కండ్లు నిప్పులు కురిశాయి. అప్పటి విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్ రాజీనామా సమర్పించారు. టీడీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ముందు ధర్నా చేశారు. తెలంగాణ ప్రకటన చేసిన చిదంబరం తమిళుడు కనుక ఆ కోపంతో కండలేరు, తెలుగు గంగ ద్వారా చెన్నై వెళ్లవలసిన తాగునీటి సరఫరా బంద్ చేశారు. మరోవైపు కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి షకీల్ అహమ్మద్ కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ ప్రకటన చేయాల్సి వచ్చిందని అసలు కారణం వెల్లడించారు. అటు లోక్‌సభలో సమైక్య నినాదాలు మార్మోగాయి. వైఎస్సార్సీపీ నేత జగన్మోహన్ రెడ్డి సమైక్యవాదానికి జై కొట్టారు. అంతవరకు తెలంగాణకు మద్దతిస్తూ వచ్చిన చిరంజీవి సమైక్య రాష్ట్ర నినాదం ఎత్తుకొని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. సినీ నటులు మంచు మోహన్ బాబు, నందమూరి హరికృష్ణ తెలంగాణకు వ్యతిరేకంగా బహిరంగ ప్రకటనలు చేశారు. టీడీపీ నేత కోడెల శివప్రసాద్, కాంగ్రెస్ ఎంపీ లగడపాటి రాజగోపాల్ ఆమరణ దీక్ష ప్రారంభించారు. అరెస్టయి విజయవాడ ఆసుపత్రిలో దీక్షలో ఉన్న లగడపాటి రాజగోపాల్ రాత్రికి రాత్రి తప్పించుకొని హైదరాబాద్ చేరుకొని పరిగెత్తుకుంటూ నిమ్స్ ఐసీయూ పడక మీదికి చేరుకోవడం అప్పట్లో పెను సంచలనం. వారం రోజులుగా నిరాహారదీక్షలో ఉన్న వ్యక్తి ఒలింపిక్స్ స్థాయిలో పరుగు లంకించుకోవడం డాక్టర్లకే అంతు పట్టలేదు. ఆంధ్ర ప్రాంత ఉత్తుత్తి ఉద్యమం, పక్షపాత మాధ్యమాల మాయాజాలం పలు నిఘా వ్యవస్థలు కలిగి ఉన్న కేంద్రంలోని పెద్దలకు తెలియనిది కాదు. ఆ మిషతో కమిటీలు, కమిషన్లు, ప్యాకేజీలంటూ తెలంగాణ ఏర్పాటు కాలయాపన చేస్తే సమస్య తెరమరుగవుతుందని భావించారు. కేసీఆర్ ఉద్యమ నాయకత్వ పటిమను, ప్రజల చైతన్యస్థాయిని తక్కువగా అంచనా వేసిన కేంద్రం ఆ దిశగా డిసెంబర్ 22న కొత్త రాగం ఎత్తుకున్నది. తెలంగాణ ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రకు పోలవరం, రాయలసీమకు పీసీసీ చీఫ్ తాయిలాలను ప్రతిపాదించింది. కేసీఆర్ దీక్ష విరమణకు రెండు రోజుల ముందు అంటే డిసెంబర్ 7న ముఖ్యమంత్రి రోశయ్య నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న అధికారపక్షం కాంగ్రెస్, ప్రతిపక్ష టీడీపీ, ప్రజారాజ్యం తెలంగాణ ఏర్పాటును ఆమోదించి తీరా కేంద్ర హోం మంత్రి చిదంబరం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేశాక ఎదురుతిరిగారు. ఎంఐఎం తప్ప, టీఆర్ఎస్ సహా మిగతా పార్టీలు తెలంగాణకు మద్దతుగా నిలిచాయి. కాంగ్రెస్, టీడీపీ 48 గంటల్లోనే స్వరం మార్చడంతో తెరవెనుక ఏదో కుట్ర జరుగుతున్నదన్న ఉద్యమకారుల అనుమానం నిజమైంది. 23న అదే చిదంబరం కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రకటన చేస్తూ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు విస్తృత చర్చలు జరపాలంటూ, రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేదంటూ వాయిదా వేశారు. తెలంగాణ వ్యతిరేక సైంధవ మూకలు తెలంగాణ ఏర్పాటు జాప్యం చేయడంలో తాత్కాలిక విజయం సాధించాయి. ఆంధ్రాలో కృతక కుటిల సమైక్య ఉద్యమం ఆగిపోయింది. చిదంబరం తొలి, మలి ప్రకటనల మధ్య 14 రోజులు ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్, టీడీపీలు సిద్ధాంతాలు, వైరుధ్యాలు, వాగ్దానాలు పక్కన పెట్టి తెలంగాణ వ్యతిరేక శిబిరంలో చేతులు కలిపాయి. విజయవాడలో దీక్ష చేస్తున్న లగడపాటి రాజగోపాల్‌ను టీడీపీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి ముద్దుపెట్టి సంఘీభావం తెలపడం సంచలనం సృష్టించింది. ఇక తానొక్కడినే సమైక్య రాష్ట్ర పరిరక్షకుడినన్నట్టు చిరంజీవి వ్యవహరించారు. మంచు మనోజ్ సినిమా షూటింగ్‌ను అడ్డుకున్న సందర్భంలో ఆయన తండ్రి మోహన్‌బాబు తెలంగాణ ఉద్యమకారులను రౌడీలతో పోల్చారు. 'మీరు పది మంది ఉంటే మేం పది వేల మందిమి, హైదరాబాద్ శ్మశానం అవుతుంద'ని కేసీఆర్‌ను బెదిరించారు. దీక్ష విరమణ తర్వాత కోలుకొని డిసెంబర్ 17న తొలిసారిగా విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ వ్యతిరేకులపై నిప్పులు చెరిగారు. 'హైదరాబాద్ తెలంగాణలో అంతర్భాగం. హైదరాబాద్ గురించి మాట్లాడితే నాలుక కోస్తా' అని తీవ్రస్వరంతో హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం దేనికైనా, ఎంతదాకా అయినా తెగించడానికి సిద్ధమేనన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ తొందరగా పూర్తిచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, బీఎస్పీ అధినేత్రి మాయావతి వంటి జాతీయ నేతలు చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు పలికారు. ఆంధ్ర ప్రాంత సమైక్య ఉద్యమాన్ని చూసి తట్టుకోలేక ఎల్బీనగర్‌కు చెందిన న్యాయవాది దయాకర్ రెడ్డి, మెదక్ జిల్లా కొండపాకకు చెందిన కన్నబోయిన ఐలయ్య, నిజామాబాద్ జిల్లా మాకులూర్‌కు చెందిన పి.గంగాధర్ అనే కానిస్టేబుల్ బలిదానాలకు పాల్పడ్డారు. సీమాంధ్ర ప్రాంతానికి చెందిన దళిత బహుజన మేధావులు, ప్రజాస్వామ్యవాదులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సంపూర్ణంగా స్వాగతించారు. ఓ రెండు ప్రధాన పచ్చ మీడియా సంస్థలు మాత్రం సమైక్యవాద ఉద్యమాన్ని భూతద్దంలో చూపించి తెలంగాణ వాదాన్ని తెరమరుగు చేయడానికి

## మంథని విద్యార్థులు అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో ప్రతిభ...



మంథని.డిసెంబర్23(ఆకాంక్ష) : హనుమకొండలోని గిరిజన భవన్ లో నిర్వహించిన అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో మంథని జపాన్ షిటోరియు షికోకై కరాటే ఇంటర్నేషనల్ శిక్షకులు కావేటి సమ్మయ్య, జడగల శివాని ఆధ్వర్యంలో దర్యాపూర్ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కేసరి సంతోష్ సహకారంతో మంథని, దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సబ్ జూనియర్ క్యాడిట్ జూనియర్ కథ, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారు. మంథని విద్యార్థులు మాచర్ల శివ, జోగుల అభిరామ్, వాసంశెట్టి ఉదయ్, జడగల మనశ్వి బంగారు పథకాలు సాధించగా ముత్తారం మండలం దరియా పూర్ ఆదర్శ పాఠశాల బాలికలు 13 బంగారు, 10 వెండి, ఒక కాంస్య పథకాలను కైవసం చేసుకున్నారు. పథకాలు సాధించిన వారిని షిటోరియు సికోకాయ్ కరాటే ఇండియా, కియో అధ్యక్షులు భరత్ శర్మ, తెలంగాణ షిటోరియు సికో కాయి రిప్రెసెంటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, షిటోరియు సికో కాయ్ కరాటే కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య,మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, రామ్ శెట్టి జయకృష్ణ, కావేటి శివ గణేష్ లు అభినందించారు

## మంథనిలో స్వర్గీయ పీవీ నరసింహారావుకు మంత్రి శ్రీధర్ బాబు ఘన నివాళులు..



.మంథనిరూరల్, డిసెంబర్ 23(ఆకాంక్ష) : మంథని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధానమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకుని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశాన్ని ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించిన మహా మేధావి పీవీ నరసింహారావు అని,దూర దృష్టి కలిగిన నేత, దేశాన్ని క్లిష్ట పరిస్థితుల్లో స్థిరత్వం వైపు తీసుకువెళ్లి, స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాలకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. బహు భాషావేత్త, పండితుడు, రచయితగా అనేక రంగాల్లో భారత మేధస్సుకు ప్రతీకగా నిలిచారన్నారు. పీవీ దూరదృష్టి సేవాభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందని, వారి ఆలోచనలు, ఆదర్శాలు మనందరికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, విద్యుత్ సలహా మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు మంథని సత్యం, మాజీ సర్పంచ్ ఉడ్నాల శ్రీనివాస్, నాయకులు పోలు శివ, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్‌లో గొర్రెలు..మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ...



మెదక్. డిసెంబర్ 23(ఆకాంక్ష) : మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో డిసెంబర్ 23న గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పశు సంపద ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో నూతన గ్రామ సర్పంచ్ పుట్టి శేఖర్, మండల యాదవ సంఘం అధ్యక్షులు గొల్ల కిష్టయ్య పాల్గొని పశుపోషకులను ఉద్దేశించి మాట్లాడారు. నట్టల వల్ల పశువులకు కలిగే నష్టాలను నివారించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు పశువైద్య శాఖ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పంపరి శివాజీ, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు పుల్లి సురేష్, ఆవారి రాకేష్, సుధాకర్ ఓఎస్‌లు పశువులకు నట్టల నివారణ మందులు వేయించి, రైతులకు అవసరమైన సూచనలు అందించారు. పశుపోషకులు ప్రభుత్వంతో పాటు పశువైద్య శాఖ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## క్షయ వ్యాధి అంతం మన పంతం...



బిజినేపల్లి. డిసెంబర్ 23(ఆకాంక్ష) : క్షయ వ్యాధి మహమ్మారిని అంతం చేయడం కోసం మనమందరము కలిసికట్టుగా పంతంతో పని చేయాలని గ్రామ సర్పంచ్ కొంగరి శంకర్ సూచించారు. బిజినేపల్లి మండలం శాయిన్పల్లి గ్రామంలో మంగళవారం నాడు జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన విభాగం, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సహకారం తో క్షయ వ్యాధి గుర్తింపు శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామం ప్రజలకు మైకు ద్వారా సమాచారం అందించి వ్యాధి వ్యాప్తి, నివారణ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. నూతంగా ఎంపిక అయిన గ్రామ సర్పంచ్ శంకర్ ప్రజలకు పలు సూచనలు చేశారు. 107 మందికి టీబీ స్క్రినింగ్ చేసి, ఎక్సరే చేసి, అవసరం అయిన వారినుండి కళ్లే నమూనా లను సేకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు టిబి సూపర్వైజర్ శ్రీనివాసులు, భవిష్య భారత్ జిల్లా మేనేజర్ సజ్జాద్ అలీ, ఏఎన్ఎం రమాదేవి, టెక్నీషియన్ అమన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సును పెంచే వేదిక్ గణితం...



బిజినేపల్లి,డిసెంబర్ 23(ఆకాంక్ష) :విద్యార్థుల మేధస్సు వికాసానికి వేదిక్ గణితం ఎంతో దోహదపడుతుందని మైత్రి అకాడమీ డైరెక్టర్ హరికృష్ణ ప్రసాద్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వేదిక్ గణితంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను సమావేశపరచి, గణిత సమస్యలను సులభంగా, వేగంగా, ఖచ్చితంగా పరిష్కరించే వేదిక్ గణిత పద్ధతులను హరికృష్ణ ప్రసాద్ విపులంగా వివరించారు. వేదిక్ గణితంలో ఉన్న మెలకువలు, సూత్రాలు, వాటి వినియోగ విధానాలను ఆసక్తికరంగా వివరించడంతో విద్యార్థులు ఆద్యంతం శ్రద్ధగా విన్నారు.వేదిక్ గణితం ద్వారా లెక్కలపై భయం తొలగి,ఆలోచనా శక్తి పెరుగుతుందని, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షల్లో విజయాలు సాధించేందుకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో వేదిక్ గణితంపై ఆసక్తి, అభిరుచి పెంపొందించేలా సెమినార్‌ను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పూర్ణ చంద్రకళ రాజు, ఉపాధ్యాయులు రాఘవేందర్‌తో పాటు ఇతర అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతుపై దాడి చేసిన కాకర్లపల్లి సర్పంచ్ పై అనర్హత వేటు వేయాలని గ్రామస్తుల ధర్నా...



మంథని. డిసెంబర్ 23(ఆకాంక్ష) :మంథని మండలం కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కొమురయ్య అదే గ్రామానికి చెందిన సామాన్య రైతు పర్వవెన సమ్మయ్య ను సర్పంచ్ ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయలేదని ఉదయం తన పొలం వద్ద ఎవరు లెని సమయంలో అతని పై దాడి చెసి తీవ్రంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయములో గ్రామస్తుల అందరూ కలిసి బాధితునితో స్థానిక మంథని పోలీస్ స్టేషన్ లొచట్ట పరమైన చర్యలు తీసుకోవాలి పిర్యాదు చెసినంతరం మంథని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు మరియు గ్రామస్తులు మాట్లాడుతూ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చెసి 24 గంటలు గడవకముందే తెల్లవారు జామున ఒక సర్పంచ్ గుండా లాగా సామాన్య రైతు పై దాడి చెయ్యడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గా సమస్యలు పరిష్కరించాల్సిన గ్రామ సర్పంచ్ ప్రత్యక్షంగా దాడులకు దిగడం హేయమైన చర్య అని అన్నారు. నాకు వ్యతిరేకంగా ఎవరైనా గ్రామములో పనిచేసిన నీతో పాటు అందరి అంతు చూస్తానని బెదిరింపులకు దిగుతున్నాడని అన్నారు. నిన్ను ఎప్పటికైనా చంపేస్తానని హెచ్చరించాడనీ బాధితుడు ఆవేదనను వ్యక్తం చేశాడు. పోలీస్ అధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన సర్పంచి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ గా రాజ్యాంగం ప్రకారం తన విధులు శాంతియుతంగా నిర్వహించాల్సింది పోయి రౌడీలా వ్యవహరించడం గ్రామంలో ఒక సామాన్య రైతుపై తీవ్రంగా గాయపరిచిన ఇట్టి సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామ సర్పంచ్ పై అనర్హత వేటు వేసి సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బూడిద గణేష్, గ్రామస్థులు మెండే రాజయ్య,ఆకుల శ్రీనివాస్, పర్వేవెన గట్టయ్య,కన్నెబోయినా ఓదెలు, ఆకుల మల్లయ్య, ఆకుల సాయి, ఎలకుర్తి మహేష్ గ్రామస్థులు పాలొగొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తొలగించడం సిగ్గుచేటు...

### వీబీజీ రామ్ జీ పథకాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి...



నాగర్ కర్నూల్. డిసెంబర్ 23(ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం జిల్లా సమితుల ఆధ్వర్యంలో కేంద్ర మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఘనంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పేద ప్రజల ఉపాధికి అండగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వీబీజీ రామ్ జీ పథకంగా తీసుకు రావడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టుల దీర్ఘకాలిక పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో పేద ప్రజల కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, నిరుద్యోగులకు సంవత్సరానికి 100 రోజుల ఉపాధి కల్పించిన ఈ పథకం కోట్లాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు.అయితే గత 25 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వమే 90 శాతం నిధులు భరించి అమలు చేసిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పేరు మార్పుతో పాటు కొత్త చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకువచ్చి ఆమోదింపజేసిందని ఆరోపించారు. కొత్త చట్టం ప్రకారం కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించాల్సి రావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై భారముపడి పథకం అమలే కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. ఇది పేద కూలీలకు వ్యతిరేకంగా, భూస్వాములు, బడాబాబులకు అనుకూలంగా రూపొందించబడిన విధానమని విమర్శించారు. మహాత్మా గాంధీని హత్య చేసిన నాథురాం గాడ్సేకు ముద్దుపేరుగా ప్రచారంలో ఉన్న 'రామ్ జీ' పేరును జాతీయ ఉపాధి పథకానికి పెట్టడం అత్యంత సిగ్గుచేటని, ఇది భారతదేశానికి చీకటి రోజుగా చరిత్రలో మిగిలిపోతుందని మండిపడ్డారు. పేదల కోసం ఒక్క కొత్త పథకాన్ని కూడా ప్రారంభించని కేంద్ర ప్రభుత్వం, ఉన్న పథకాలకు పేర్లు మార్చి గొప్పలు చెప్పుకోవడం తగదని స్పష్టం చేశారు.పాత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని, కొత్తగా తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ పథకాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీతో పాటు ఇండియా కూటమి పార్టీలు దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాయని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్, వెనపల్లి రవీందర్, నాగర్ కర్నూల్ సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, టౌన్ నాయకులు వాడాల బాల పిరు, నాగర్ కర్నూల్ మండల సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగపూర్ మధు, వెంకటేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## తాడూరులో మహిళల ఆరోగ్యంపై ఆటా అవగాహన సదస్సు... ఉచిత వైద్య శిబిరం...



నాగర్‌కర్నూల్. డిసెంబర్ 23(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక దృష్టితో అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా), మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సంతోష్ బదావత్, ఎమ్మెల్యే కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆటా ప్రెసిడెంట్ జయంత్ చల్లా, ఎలెక్ట్ ప్రెసిడెంట్ సతీష్ రామసహాయం రెడ్డి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ బదావత్ మాట్లాడుతూ,మహిళల ఆరోగ్యం కుటుంబం, సమాజం, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత, మధుమేహం, రక్తపోటు గర్భాశయ సమస్యలు, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఇటువంటి శిబిరాల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆరోగ్యమే అసలైన సంపద అని పేర్కొంటూ, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఆటా ప్రెసిడెంట్ జయంత్ చల్లా, ఎలెక్ట్ ప్రెసిడెంట్ సతీష్ రామసహాయం రెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఆటా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి వైద్య నిపుణుల సహకారంతో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ సమాజానికి సేవ చేయడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గైనకాలజీ సంబంధిత సలహాలు అందించారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఉపన్యాసాలు, సందేహ నివృత్తి కార్యక్రమాలు మహిళలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లయ్య, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, కో-చైర్ నరసింహ ద్యాసాని, సాయి సుధిని, ట్రెజరర్ శ్రీకాంత్ గుడిపాటి, క్రీడల సమన్వయకర్త విజయ్ గోలి, ప్రతినిధులు శ్రీధర్ బాణాల, కాశీ కొత్త, రామకృష్ణ అలా, సుధీర్ దామిడి, శ్రీధర్ తిరిపతి, పరమేష్ భీంరెడ్డి, రాజు కక్కెర్ల, రఘువీర్ మర్రిపెద్ది, వినోద్ కోదూరు, కిషోర్ గూడూరు, నర్సిరెడ్డి గడ్డికోపుల, విష్ణు మాధవరం, హరీష్ బత్తిని, సుమ ముప్పాల, వేణు నక్షత్రం, లక్ష్ చేపూరి, అనంత్ పజ్జూర్, అరవింద్ ముప్పిడి, తిరుమల్ మునుకుంట్ల, మీడియా సలహాదారు ఈశ్వర్ బండా, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి రవి నాయక్, కేజీబీవి పర్యవేక్షణ అధికారిని శోభారాణి, తాడూరు మండల విద్యాధికారి త్యాగరాజు గౌడ్, కేజీబీవి ప్రత్యేక అధికారి విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో సిపిఐ రాస్తారోకో...



### మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పును తీవ్రంగా వ్యతిరేకించిన కమ్యూనిస్టులు...

మంచిర్యాల,డిసెంబర్ 23(ఆకాంక్ష) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బెల్లంపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మహాత్మా గాంధీ కూడలి వద్ద సిపిఐ నాయకులు, కార్యకర్తలు రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ, దేశంలో పేద ప్రజలకు పనులు లేక, జీవనాధారం కోల్పోయి ఆకలి చావులు చోటుచేసుకుంటున్న తరుణంలో వాటికి శాశ్వత పరిష్కారంగా 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడి ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు సమకూర్చి కోట్లాది పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంతో పాటు ఆకలి చావులను అడ్డుకున్నదని తెలిపారు.అలాంటి ప్రజా హిత పథకానికి ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తూ, మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీజీ రామ్ జీ)'గా పేరు మార్చడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి సంపన్నులను మరింత సంపన్నులుగా చేస్తూ, పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పథకాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పేరుతోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు బొంతల లక్ష్మీనారాయణ, కొండు బానేశ్, జిల్లా సమితి సభ్యులు తిలక్ అంబేద్కర్, డిఆర్ శ్రీధర్, రత్నం రాజం, బీకేఎంయూ జాతీయ సమితి సభ్యులు అక్కెపల్లి బాపు, జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాడి పోశం, నాయకులు బొంకూర్ రామచందర్, బియ్యాల ఉపేందర్, దాగం రాజలింగు, ప్రహల్లాద, కృష్ణింగు హనుమంతు, పులి శంకర్, మహేందర్ రెడ్డి, సుధాకర్‌తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం....



ఓదెల,డిసెంబర్ 23(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాలనలో రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. లక్షల రూపాయల రుణమాఫీ, సన్నాలకు బోనస్, రైతు నేస్తం, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతన్నకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కష్టశ్రమ వల్లనే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతోందని, అలాగే దేశ ఆహార భద్రతలో రైతుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు నాయకత్వంలో రైతులు పండించిన పంటను గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తూ ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తోందని తెలిపారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని వరి నాట్ల వద్ద రైతులతో కలిసి స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కందుల అశోక్, బండి ప్రభాకర్, బండి ఐలయ్య, రాహుల్, మల్లయ్యతో పాటు పలువురు రైతులు, మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మాతా శిశు మరణాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు...

నాగర్ కర్నూల్. డిసెంబర్ 23(ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మాతా, శిశు మరణాలను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందేలా వైద్య, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న మాతా, శిశు మరణాలపై డీఎంహెచ్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. తిమ్మాజీపేట, లట్టుపల్లి, పెంట్లవెల్లి, అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇటీవల జరిగిన నాలుగు మాతృ మరణాలపై ప్రత్యేకంగా సమీక్ష చేపట్టారు. సంబంధిత వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో చర్చించి జరిగిన వాస్తవాలను విశ్లేషిస్తూ మరణాలకు దారితీసిన కారణాలను గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. రవికుమార్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని అన్నారు. ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలనే లక్ష్యంతో వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ఎల్ఎంపి రిజిస్టర్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మహిళకు నెలసరి మిస్ అయిన వెంటనే



ప్రెగ్నెన్సీ టెస్ట్ నిర్వహించి గర్భ నిర్ధారణ అయితే తక్షణమే నమోదు చేయాలని ఆదేశించారు.గర్భం దాల్చిన 12 వారాల లోపే నమోదు పూర్తిచేసి, రక్త నమూనాలను సేకరించి జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపాలని తెలిపారు. ప్రతి సారి గర్భవతిని పరీక్షించినప్పుడు రక్తపోటు, హిమోగ్లోబిన్, బ్లడ్ షుగర్ స్థాయి, బరువు వంటి ప్రాథమిక పరీక్షలు తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. పర్యవేక్షణ సిబ్బంది గుర్తించిన హైరిస్క్ గర్భవతులను ప్రత్యేకంగా ఫాలోఅప్ చేసి, వారు సురక్షిత మాతృత్వం పొందేవరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అనంతరం గత నాలుగు నెలల్లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో జరిగిన 16 శిశు మరణాలపై కూడా సమీక్ష నిర్వహించారు. శిశువులలో పుట్టుకతో వచ్చే అవయవ లోపాలను నివారించేందుకు ప్రతి గర్భవతికి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక టీఫ్ స్కానింగ్ పరీక్ష తప్పనిసరిగా చేయించాలని సూచించారు.



గర్భిణీలలో రక్తహీనతను అరికట్టేందుకు ప్రతిరోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ విషయంలో కుటుంబ సభ్యులు, ముఖ్యంగా భర్తల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ తారా సింగ్, ఇంచార్జ్ టీకాకరణ అధికారి డాక్టర్ శివకుమార్, గైనకాలజిస్టులు డాక్టర్ కవిత, డాక్టర్ విజయకుమార్, పిడియాట్రీషియన్లు డాక్టర్ సిరాజుద్దీన్, డాక్టర్ రాజేష్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బంది కొత్త నిరంజన్, బాదం రాజేష్, ఎన్‌డీవీ చారి, డీపీఎచ్ఎన్ మంగమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు జీవితంపై దాగం రాజారాం ఆవేదనాత్మక వ్యాఖ్యలు....

మంచిర్యాల, డిసెంబర్ 23(ఆకాంక్ష) : మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ(ఎం) పార్టీ తాండూర్ మండల కార్యదర్శి దాగం రాజారాం రైతు జీవితంపై హృదయాన్ని కదిలించే వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతు బతుకు ప్రభుత్వాలు మారినా మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కష్టం,త్యాగం శ్రమపై రాజకీయ వేదికలపై మాటలు వినిపిస్తున్నా,వాస్తవంగా రైతు సమస్యలకు పరిష్కారం దొరకడం లేదని అన్నారు.రైతు సేద్యం చేస్తే ఫలితం శూన్యంగా మారుతోందని, కోట్ల మెతుకులు పండించినా తనకు తినడానికి సరైన భద్రత లేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. భూదేవతను తల్లిగా భావించి పొలాన్ని చదును చేసి, వాతావరణ సమతుల్యతను కాపాడుతూ, భవిష్యత్ తరాల కోసం ప్రకృతి అనుకూల వ్యవసాయం చేస్తున్న రైతు జీవితంలో మాత్రం వెలుగు కనిపించడం లేదన్నారు. ఎండ, వాన, చలి, చీడపీడలు, ప్రకృతి విపత్తులు, అడవి జంతువుల దాడులను ఎదుర్కొంటూ అహర్నిశలు శ్రమించి పంటలు పండిస్తున్న రైతు, చివరికి తన పంటకు గిట్టుబాటు ధర కూడా పొందలేని దుస్థితిలో ఉన్నాడని చెప్పారు.పురాతన కాలంలో వస్తు మార్పిడి వ్యవస్థ నుంచి నేటి శాస్త్ర సాంకేతిక హరిత విప్లవం వరకూ వ్యవసాయం ఎంతో మార్పులు చవిచూసినా, రైతు బతుకులో మాత్రం మార్పు రాలేదని దాగం రాజారాం అన్నారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమావేశాలు, స్టేజీలపై రైతును 'రైతు రాజు' అంటూ పొగిడినా, నిజ జీవితంలో రైతు రాజుగా మారిన దాఖలాలు లేవని ప్రశ్నించారు.గత కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను అధ్యయనం చేయడానికి ఒక కమిటీని నియమించి నివేదిక తెప్పించిందని అయితే ఆ నివేదికలో సూచించిన అంశాలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. రైతుల అప్పులు, పంటల నష్టాలు, గిట్టుబాటు ధరలు, సాగునీటి సమస్యలు, వ్యవసాయ కార్మికుల భద్రత వంటి మౌలిక సమస్యలను ఇకనైనా ప్రభుత్వాలు సీరియస్‌గా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాండూర్ మండల అధ్యక్షులు



వేల్పుల శంకర్, బొల్లం రాజేశం తదితరులు పాల్గొని రైతు సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జాతీయ రైతు దినోత్సవం రోజైనా రైతు జీవితంపై సమాజం, ప్రభుత్వాలు ఆలోచించాలని, మాటలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలని పాల్గొన్న నాయకులు కోరారు.

# ఎన్నికల డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలి....

నాగర్‌కర్నూల్. డిసెంబర్ 23(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్దునూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ) ముందు ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన పారితోషికాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ వాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన లెప్రసీ సర్వేకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకుండానే మళ్లీ సర్వేలు చేయాలని అధికారులు ఆశాలపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. చేసిన పనికి పారితోషకం చెల్లించినప్పుడే అదనపు పనులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో విధులు నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు చేయలేదని, ఈ నెలలో మూడు దఫాలుగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆశా వర్కర్లు విధులు నిర్వహించినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. అలాగే గతంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన బకాయిలు కూడా ఇంకా చెల్లించలేదని తెలిపారు. అదే విధంగా ఏఎన్‌సీ టీబీ టార్గెట్‌ను రద్దు చేయాలని, సబ్‌సెంటర్లలో ఓపీ డ్యూటీలను రద్దు చేయాలని, ప్రతి నెల ఆశా బిల్ పేపర్స్‌ను అధికారులు సమయానికి అందజేయాలని డిమాండ్ చేశారు. సర్వేలకు అవసరమైన సామాగ్రిని అధికారులు ఇవ్వక ఆశాలతోనే తెప్పిస్తున్న పరిస్థితిని మార్చాలని కోరారు. పూనం క్లాత్ క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని, ఆశా డే సందర్భంగా ఇచ్చే వ్యాక్సిన్‌ను సబ్‌సెంటర్ల వారిగా డోర్ డెలివరీ చేయాలని డిమాండ్ చేశారు. అనేక పిహెచ్‌సీల్లో సిస్టర్లు, మెడికల్ ఆఫీసర్లు ఆశాలను అనవసర కారణాలతో




ఇబ్బందులకు గురి చేస్తూ దూషిస్తున్నారని ఆరోపిస్తూ ఇలాంటి చర్యలు కొనసాగితే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సువర్ణతో పాటు మంజుల, లక్ష్మి, జ్యోతి, నిర్మల, చంద్రకళ, నర్మదా, మానస, శ్రీదేవి, నాగలక్ష్మి, అలివేల, భారతి, లక్ష్మి, వెంకటమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన చెక్‌డ్యామ్ పై నిష్పక్షపాతంగా విచారణ చేపడతాం - మంత్రి శ్రీధర్ బాబు


మంథని. డిసెంబర్ 23(ఆకాంక్ష) : గత ప్రభుత్వం నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి వల్ల మానేరు వాగుల్లోని చెక్ డ్యాం లు దెబ్బతిన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో మానేరు వాగులో కొట్టుకుపోయిన చెక్ డ్యాం ను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాములు నాణ్యత లోపం వల్ల కొట్టుకుపోయాయని మంత్రి ఆరోపించారు. అడవి సోమన్ పల్లి గ్రామంలోని చెక్ డ్యాముకు నిర్మించిన నాటి నుండే కింది భాగంలో నీరు లీకేజీ ఉండేదని గ్రామ పెద్దలు చాలా సార్లు చెప్పారని తెలిపారు. నిర్మాణంలో నాణ్యతా లోపం వల్లే చెక్ డ్యాం కూలిపోయిందని అన్నారు. ఎవరి లబ్ధి కోసం, ఎవరి కమిషన్ల కోసం చెక్ డ్యాం ల నిర్మాణం జరిగిందో, నాణ్యతా లోపాలతో చెక్ డ్యాంలు కూలిపోవడం వెనుక ఎం జరిగిందో ప్రజా ప్రభుత్వంలో నిష్పక్షపాతంగా విచారణ చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంట మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, అడవి సోమన్ పల్లి సర్పంచ్ గట్టు దామోదర్, మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిబూషణ్ కాచే, మంథని ఆర్డీఓ సురేష్, నీటి పారుదల శాఖా అధికారులు, ఏసిపి మడత రమేష్ గౌడ్, మంథని సీఐ బొల్లం రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాజేశం, మంథని సత్యం, కొత్త శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నీళ్ల పేరుతో నిప్పు రాజేస్తున్న కేసీఆర్...

### మళ్లీ ప్రాంతీయ చిచ్చే రాజకీయ క్రీడ...అక్కపాక తిరుపతి ఫైర్...


పెద్దపల్లి,డిసెంబర్ 23(ఆకాంక్ష) : నీటి సమస్యల పేరుతో ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావాలనే రాజకీయ క్రీడకే కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని అక్కపాక తిరుపతి ఫైర్ తీవ్ర విమర్శలు చేశారు. పెద్దపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు నాయుడుపై అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిన కేసీఆర్, మళ్లీ అవే పద్ధతులతో సెంటిమెంట్ రాజేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. అయితే ఈసారి ప్రజలు అలాంటి అబద్ధాలను నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లి కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేస్తానని ప్రకటించిన కేసీఆర్, పదేళ్లపాటు అధికారంలో ఉన్నా ఎందుకు పూర్తి చేయలేక పోయారని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో కోట్ల రూపాయలు చేతులు మారాయని, ఆ అంశాలపై తన కూతురు కవిత చేసిన విమర్శలకు సమాధానం చెప్పకుండా, ఇరవై సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడిని విమర్శించడం ఏంటని ఆయన నిలదీశారు.అధికారం కోల్పోయిన తర్వాత రెండేళ్లపాటు ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్, ఇప్పుడు మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు గడిచినా ఇంకా చంద్రబాబును విమర్శించడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. విశాఖపట్నంలో పరిశ్రమల కోసం చంద్రబాబు ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంఓయూల్లో అటెండర్ల పేర్లు కూడా ఉన్నాయంటూ కేసీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. అలాంటి ఎంఓయూలు కేసీఆర్ స్నేహితుడు జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే జరిగాయని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని సీట్లు బీఆర్ఎస్‌కు రావడంతో ఫామ్‌హౌస్ నుంచి బయటికి వచ్చి చంద్రబాబును విమర్శించడం సిగ్గుచేటని నీమాయ మాటలను ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. రెండేళ్లపాటు ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకున్న కేసీఆర్‌కు, నిరంతరం ప్రజల కోసం కష్టపడుతూ స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్న చంద్రబాబు




నాయుడిని విమర్శించే నైతిక హక్కు లేదని అక్కపాక తిరుపతి ఫైర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కోళ్ల కిషన్ రావు, కొప్పుల మురళి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తోట వెంకటేష్ పటేల్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రజకులను అవమానించిన కాంగ్రెస్ నేత యుగంధర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి...

### లేదంటే ఇంటి ముట్టడికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి హెచ్చరిక...



గోదావరిఖని,డిసెంబర్ 23(ఆకాంక్ష) : ఎటువంటి సంబంధం లేని అంశంలో రజక కులానికి సంబంధించిన పదాలను అవమానకరంగా ఉపయోగించి మాట్లాడిన రామగుండం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యుగంధర్ వెంటనే రజకులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పని పక్షంలో యుగంధర్ నివాసాన్ని ముట్టడిస్తామని ఆయన తీవ్ర హెచ్చరిక చేశారు. మంగళవారం గోదావరిఖనిలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ముక్కెర శ్రీనివాస్ మాట్లాడుతూ, రజక సమాజాన్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు అత్యంత ఖండనీయమని అన్నారు. రజకులలో ఉన్నత చదువులు చదివిన వారు లేరా? ఉన్నత ఉద్యోగాలు నిర్వహిస్తున్న వారు లేరా? అని ప్రశ్నించారు. “నీకు చదువు నేర్పినవాడు ఎవడు? సాకలి చదువు నేర్చుకున్నావు” అనే వ్యాఖ్యల అర్థం ఏమిటో యుగంధర్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. చాకలి చదువు' అనే పదాన్ని ఉపయోగించి చదువునే తక్కువ చూపుగా మాట్లాడటం సమాజంలోని ఒక వర్గాన్ని అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువులో కూడా కుల విభేదాలు చూపిస్తారా? అని నిలదీశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రజకులను కించపరిచేలా మాట్లాడటం సహించబోమని స్పష్టం చేశారు.రజక సమాజం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని, విద్య, ఉద్యోగాలు, ప్రజాసేవలో విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. అలాంటి సమాజాన్ని అవమానించే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి, సామాజిక సమానత్వానికి విరుద్ధమని పేర్కొన్నారు. యుగంధర్ చేసిన వ్యాఖ్యలపై తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ముక్కెర శ్రీనివాస్ హెచ్చరించారు.

## టీఆర్ఎస్‌డీ పార్టీలో మహిళల భారీ చేరికలు...



గోదావరిఖని,డిసెంబర్ 23(ఆకాంక్ష) :

తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ (టీఆర్ఎస్‌డీ) పార్టీలో మహిళల భారీ చేరికలు చోటు చేసుకున్నాయి. మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధికి చెందిన సుమారు 50 మంది మహిళలు టీఆర్ఎస్‌డీ పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరారు. కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు నీలం బిక్షపతి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహిళలను సాదరంగా ఆహ్వానించి, పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సభలో నేతలు మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో టీఆర్ఎస్‌డీ పార్టీలోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ నాయకత్వంలో త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పోటీ చేసే మహిళలకు పార్టీ పరంగా పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. మహిళల సాధికారతతో పాటు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి లక్ష్మి, ముత్తునూరి రాజమ్మ, పల్లె మంజుల, సమ్మెట రాణి, దుబ్బాక వనజ, కోట ఉమాదేవి, పారిపెల్లి లక్ష్మి, దేవసాని స్రవంతి, ముత్తునూరి భారతమ్మ, కోట స్వరూప, గంధం రాధమ్మతో పాటు పార్టీ నాయకులు బాలసాని కొమురయ్య, ఆవునూరి కుమార్, బాలసాని సరోజన తదితరులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు యుగంధర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి...

### రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి అల్వాల రాజేందర్...



పెద్దపల్లి, డిసెంబర్ 23(ఆకాంక్ష) :రామగుండం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యుగంధర్ ఎటువంటి సంబంధం లేని అంశంలో రజక కులానికి సంబంధించిన పదాలను అవమానకరంగా ఉపయోగించారని, వెంటనే రజకులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధికార ప్రతినిధి అలువాల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. క్షమాపణ చెప్పడంలో విఫలమైతే రజక సంఘం ఆధ్వర్యంలో యుగంధర్ నివాసాన్ని ముట్టడిస్తామని ఆయన స్పష్టం చేశారు.రజక సమాజాన్ని కించపరిచే రీతిలో మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమని రాజేందర్ పేర్కొన్నారు. రజకుల్లో ఉన్నత విద్యలు అభ్యసించిన వారు లేరా? ఉన్నత ఉద్యోగాలు నిర్వహిస్తున్నవారు లేరా? అని ప్రశ్నించారు. “నీకు చదువు నేర్పినోడెవడో సాకలి” వంటి వ్యాఖ్యలు రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘చాకలి చదువు’ అనే పదప్రయోగం ద్వారా చదువును కూడా కులంతో కొలిచే దురభిప్రాయాన్ని ప్రదర్శించారని విమర్శించారు.యుగంధర్ చేసిన వ్యాఖ్యలకు సరైన సమాధానం చెప్పాలని, రజకులను తక్కువచేసే భావజాలానికి తక్షణమే క్షమాపణలతో ముగింపు పలకాలని రాజేందర్ డిమాండ్ చేశారు. రజక సమాజంపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే సహించబోమని, సమాజ గౌరవాన్ని కాపాడేందుకు అవసరమైన పోరాటానికి సిద్ధమని ఆయన హెచ్చరించారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ‘వన్ డే కిసాన్’ కార్యక్రమం...



పెద్దపల్లి. డిసెంబర్ 23(ఆకాంక్ష) : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులచే ‘వన్ డే కిసాన్’ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కనగర్తి గ్రామంలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, రైతుల జీవన విధానం, వ్యవసాయ కష్టసుఖాలను ప్రత్యక్షంగా అనుభవించారు.వ్యవసాయ క్షేత్రంలో రైతులు వరి నాట్లు వేసే విధానాన్ని విద్యార్థులు దగ్గరుండి పరిశీలించారు. నాట్లు వేసే సరైన సమయం, నారు వేసిన నాటి నుంచి పంట కోత వరకు ఎదురయ్యే వివిధ దశలు, ప్రతి దశలో రైతులు ఎదుర్కొనే సమస్యలు, వాతావరణ ప్రభావాలు, కూలీల కొరత వంటి అంశాలపై రైతులను ప్రశ్నిస్తూ వివరంగా తెలుసుకున్నారు. పంట పండే వరకు రైతులు పడే శ్రమను చూసి విద్యార్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అక్కడి రైతులను శాల్వాలతో సత్కరించి, వారిచే కేక్ కట్ చేయించారు. అనంతరం “జై జవాన్ జై కిసాన్”, “భారత్ మాతాకీ జై” అంటూ నినాదాలు చేస్తూ రైతుల సేవలను కొనియాడారు. వ్యవసాయ క్షేత్రంలో నాట్లు వేసిన అనంతరం విద్యార్థులు అక్కడే కూర్చొని భోజనం చేసి, రైతుల జీవన శైలిని మరింత సమీపంగా అనుభవించారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు రైతులు పడుతున్న కష్టాలను తమ మాటల్లో వ్యక్తపరుస్తూ, సమాజం రైతులను గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఏర్పాటు చేయగా కరస్పాండెంట్లు రజనీ దేవి, కుమారస్వామి, అలేఖ్య, ఆకుల అజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పడిపోతున్న రూపాయి విలువ మన ఆర్థిక వ్యవస్థకు నష్టం చేస్తుందా? RBI గవర్నర్ ఏమన్నారంటే..?




రూపాయి బలహీనత భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపదని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. ఇది అసాధారణం కాదని, గత పదేళ్ల సగటు క్షీణతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. బలమైన డాలర్, విదేశీ పెట్టుబడుల తరలింపు వంటి కారణాలతో రూపాయి ఒత్తిడికి గురైంది. రూపాయి బలహీనత భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) గవర్నర్ సంజయ్ మల్హోత్రా విశ్వసిస్తున్నారు. ప్రస్తుత రూపాయి క్షీణత స్థాయి గత కంటే భిన్నంగా ఏం లేదని, దీనిని అసాధారణంగా పరిగణించలేమని ఆయన అన్నారు. గత 10 సంవత్సరాలలో రూపాయి విలువ సగటున సంవత్సరానికి 3 శాతం తగ్గిందని, 20 సంవత్సరాల కాలంలో ఈ తగ్గుదల ఏటా దాదాపు 3.4 శాతం ఉందని ఆర్‌బిఐ గవర్నర్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ప్రస్తుత తగ్గుదలను అసాధారణంగా పరిగణించకూడదు. కాలక్రమేణా కరెన్సీ హెచ్చుతగ్గులు సహజ ప్రక్రియ అని ఆయన అన్నారు. ఈ సంవత్సరం అనేక కారణాల వల్ల రూపాయి ఒత్తిడిలో పడింది. బలపడుతున్న %ఖూ% డాలర్, భారతదేశం నుండి విదేశీ పెట్టుబడిదారుల తరలింపు, సంభావ్య భారతదేశం-%ఖూ% వాణిజ్య సుంకాల ఒప్పందం చుట్టూ ఉన్న అనిశ్చితి అన్నీ రూపాయిని బలహీనపరిచాయి. డిసెంబర్ మధ్యలో డాలర్‌తో పోలిస్తే రూపాయి రికార్డు కనిష్ట స్థాయికి చేరుకుంది. 2025లో ఇప్పటివరకు రూపాయి బలహీనమైన పనితీరు కనబరిచిన ఆసియా కరెన్సీలలో ఒకటిగా ఉంది. రూపాయి కదలికకు సంబంధించి ఆర్‌బిఐ వ్యూహం గతంలో కంటే కొంత భిన్నంగా కనిపిస్తోంది. గవర్నర్ ప్రకారం కేంద్ర బ్యాంకు ఇప్పుడు మార్కెట్ శక్తులకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. కరెన్సీ మార్కెట్లో అధిక అస్థిరత లేదా ఊహాగానాలు అభివృద్ధి చెందడం ప్రారంభించినప్పుడు మాత్రమే ఆర్‌బిఐ జోక్యం చేసుకుంటుంది. రూపాయికి స్థిర విలువను నిర్ణయించడం కాదని, అస్థిరతను నివారించడమే ఆర్‌బిఐ లక్ష్యం అని ఆయన అంటున్నారు.

## డిసెంబర్ 31 వచ్చేస్తోంది! ఇంకా ఈ పని చేయకుంటే.. వెంటనే చేయండి! లేదంటే ఇబ్బంది తప్పదు..

మీ పాన్, ఆధార్‌ను డిసెంబర్ 31లోగా లింక్ చేయడం అత్యవసరం. లేదంటే జనవరి 1, 2026 నుండి మీ పాన్ నిష్క్రియంగా మారుతుంది. ఆదాయపు పన్ను రిటర్న్‌లు, బ్యాంక్ లావాదేవీలు వంటి అనేక ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలుగుతుంది. నిష్క్రియ పాన్‌ను తిరిగి సక్రియం చేయడానికి రూ.1000 జరిమానా చెల్లించాలి. మీరు ఇంకా మీ పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయకపోతే వెంటనే పూర్తి చేయండి. డిసెంబర్ 31 గడువు అని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2026 జనవరి 1 నుండి పాన్ ఇన్‌యాక్టివ్‌గా మారిపోతుంది. గడువు సమీపిస్తున్న కొద్దీ, పన్ను చెల్లింపుదారులలో ఆందోళన పెరుగుతోంది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడి ఆధారంగా గతంలో పాన్‌లు జారీ చేయబడిన వారు ఇప్పుడు తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను శాఖకు అందించాలని స్పష్టం చేస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. పన్ను వ్యవస్థను పారదర్శకంగా మార్చడం, నకిలీ లేా నకిలీ పాన్‌ల వాడకాన్ని నిరోధించడం ప్రభుత్వ లక్ష్యం. మీ పాన్ ఆధార్‌తో లింక్ చేయకుంటే, పాన్ కార్డ్ ఇన్‌యాక్టివ్‌గా మారితే, మీరు అనేక ముఖ్యమైన పనులను చేయలేరు. ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం కష్టమవుతుంది, అనేక బ్యాంకు లావాదేవీలు నిలిచిపోవచ్చు, పెట్టుబడి లేదా ఆస్తి సంబంధిత లావాదేవీలు కూడా అంతరాయం కలిగించవచ్చు. మొత్తంమీద రోజువారీ ఆర్థిక పనులు ప్రభావితం కావచ్చు. మీ పాన్ నిష్క్రియంగా మారితే, భయపడాల్సిన అవసరం లేదు, కానీ అది కచ్చితంగా మీ వాలెట్‌పై ప్రభావం చూపుతుంది. మీ పాన్‌ను తిరిగి యాక్టివేట్ చేయడానికి దానిని ఆధార్‌తో లింక్ చేయాలి, దానితో పాటు రూ.1,000 జరిమానా కూడా విధించాలి. కాబట్టి దాన్ని ముందుగానే లింక్ చేయడం, అదనపు ఖర్చులను నివారించడం ఉత్తమం. శుభవార్త ఏమిటంటే మీ పాన్, ఆధార్‌ను లింక్ చేయడం చాలా సులభమైన ప్రక్రియ. మీరు ఎక్కడికీ ప్రయాణించాల్సిన అవసరం లేదు. ఆదాయపు పన్ను శాఖ ఇ-ఫైలింగ్ పోర్టల్‌ను సందర్శించడం ద్వారా దీన్ని కొన్ని నిమిషాల్లో చేయవచ్చు.

## క్షమాపణ చెప్పకపోతే ఇంటి ముందు టెంట్ వేసి పోరాటం చేస్తాం...

24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలి....


నాయకులు అజ్ఞానంతో చేసే వ్యాఖ్యలతో రామగుండంలో కాంగ్రెస్ పార్టీకి అప్రతిష్టపాలు...

మీడియా సమావేశంలో రజక సంఘం నాయకులు ఆగ్రహం...




గోదావరిఖని, **ఆకాంక్ష డిసెంబర్ 23 :** రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు యుగంధర్ రజక వృత్తిని అవమానించేలా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.ఎటువంటి సంబంధం లేని అంశాల్లో రజకుల వృత్తిని కించపరిచేలా "సాకలోడి చదువు" అంటూ అవమానకర వ్యాఖ్యలు చేయడం పట్ల రజక సంఘాల, వృత్తిదారులు, సామాజిక వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.రజకులు శతాబ్దాలుగా గౌరవప్రదంగా కొనసాగిస్తున్న తమ సంప్రదాయ వృత్తిని అవమానించడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశాల్లో కానీ ఇతర సందర్భాల్లో కానీ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు కనీస పరిజ్ఞానం అవగాహన లేకుండా మాట్లాడడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుంది. ఇతర కులాలకు ఒక చదువుడ రజకులకు మరో చదువు ఉంటుందా?" అంటూ కాంగ్రెస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలు సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని మండిపడ్డారు. తెలిసీ తెలియని వ్యాఖ్యలతో ఒక వర్గాన్ని కించపరచడం ద్వారా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అపప్రద కలిగిస్తున్నారని విమర్శించారు.ఈ వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు యుగంధర్ ఇంటి ముందు టెంట్ వేసుకొని తమ వృత్తిని కొనసాగిస్తూ నిరసన చేపడతామని రజక సంఘాల నాయకులు హెచ్చరించారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వ్యక్తి బహిరంగంగా క్షమాపణ చెప్పేవరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఇటీవల నియోజకవర్గంలో కూల్చివేతల అంశాలతోనే ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీకి, ఇప్పుడు రజక వృత్తి అవమాన ఘటన మరింత నష్టాన్ని తెచ్చిపెడుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పార్టీలు ఏవైనా కావచ్చు, ఎటువంటి సంబంధం లేని విషయాల్లో వృత్తులను, కులాలను అవమానించడం సరికాదని పలువురు అభిప్రాయపడ్డారు.జరిగిన సన్నివేశాన్ని పక్కనపెట్టి, అసలు రజక వృత్తిని ఎందుకు అవమానకరంగా మాట్లాడాల్సి వచ్చిందో అర్థం కావడం లేదు" అని రజక సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల్లోగా కాంగ్రెస్ నాయకుడు యుగంధర్ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో, నాయకుడిపై చర్యలు తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నియోజకవర్గంలో నెలకొంది.

## కొత్త ఐటీ చట్టం.. అధికారుల చేతికి బ్యాంక్ అకౌంట్ సోషల్ మీడియా అకౌంట్ల యాక్సెస్! వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి..




ఏప్రిల్ 1, 2026 నుండి కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025 ప్రకారం పన్ను అధికారులు మీ బ్యాంక్ ఖాతాలు, ఇమెయిల్‌లు, సోషల్ మీడియా, క్లౌడ్ స్టోరేజ్‌లను యాక్సెస్ చేయగలరు. పన్ను ఎగవేతను అరికట్టడానికి, డిజిటల్ లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో ఈ డిజిటల్ శోధనలు ప్రవేశపెట్టారు. భారతదేశ ఆదాయపు పన్ను శాఖ కొత్త డిజిటల్ దశలోకి ప్రవేశించనుంది. ఏప్రిల్ 1, 2026 నుండి ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు, 2025 ప్రకారం పన్ను అధికారులు మీ బ్యాంక్ ఖాతాలు, ఇమెయిల్‌లు, సోషల్ మీడియా ప్రొఫైల్‌లు, క్లౌడ్ స్టోరేజ్, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లను యాక్సెస్ చేయడానికి చట్టబద్ధంగా అధికారం కలిగి ఉంటారు. వెల్లడించని ఆదాయం లేదా పన్ను ఎగవేతను అనుమానించినట్లయితే కొత్త చట్టం సాంప్రదాయ ఆదాయపు పన్ను శోధనలపై విస్తరిస్తుంది. ఇప్పటి వరకు నగదు, ఆభరణాలు లేదా పత్రాలు వంటి భౌతిక ఆస్తులను మాత్రమే తనిఖీ చేసే అధికారులు ఇక నుంచి పైన పేర్కొన్న అన్ని వివరాలు చెక్ చేసే అధికారం కలిగి ఉంటారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025 డిజిటల్-ఫస్ట్ ఎకానమీ కోసం ఈ ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొచ్చారు. ఈ కొత్త చట్టం ప్రకారం.. బిల్లు "వర్చువల్ డిజిటల్ స్పేస్" అని పిలిచే వాటిని యాక్సెస్ చేయడానికి పన్ను అధికారులకు అనుమతి ఉంటుంది. ఇందులో ఇమెయిల్ ఖాతాలు, సోషల్ మీడియా ప్రొఫైల్స్, క్లౌడ్ స్టోరేజ్, ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ వాలెట్లు, ట్రేడింగ్, పెట్టుబడి ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక లేదా లావాదేవీల డేటాను నిల్వ చేయగల ఇతర ఆన్‌లైన్ రిపోజిటరీలు ఉన్నాయి. డిజిటల్ సెర్చ్ వెనుక ఉన్న ఉద్దేశం ఏంటంటే.. ప్రభుత్వం ప్రకారం డబ్బు ఎక్కువగా ఆన్‌లైన్‌లోకి తరలిస్తున్నారు. ఇప్పుడు చాలా లావాదేవీలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయి. ఫలితంగా పన్ను అమలు కూడా ఆ దిశగా మారుతోంది. క్రిప్టో ఆస్తులు, విదేశీ వ్యాపార ఖాతాల నుండి డిజిటల్ వాలెట్లు, ఆన్‌లైన్ వ్యాపారాల వరకు, నేడు ఆర్థిక కార్యకలాపాలు స్పష్టమైన డిజిటల్ పాదముద్రను వదిలివేస్తున్నాయి. ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లపై ఆధారపడే అధునాతన పన్ను ఎగవేత పద్ధతులను ట్రాక్ చేయడానికి సాంప్రదాయ శోధన శక్తులు ఇకపై సరిపోవని అధికారులు వాదిస్తున్నారు. డిజిటల్ రంగంలోకి సోదా, స్వాధీన అధికారాలను విస్తరించడం ద్వారా, ప్రభుత్వం వెల్లడించని ఆదాయం, ఆస్తులను దాచి ఉంచడానికి అనుమతించే అంతరాలను పూడ్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆన్‌లైన్ షాపింగ్.. ఒక్క ఏడాదిలో ఓ కస్టమర్ ఎన్ని కండోమ్‌లు ఆర్డర్ చేశాడో తెలుసా? కళ్లుబైర్లు కమ్మే నిజాలు



ఆన్‌లైన్ షాపింగ్ ప్రజలకు బాగా అలవాటు పడి, చిన్న వస్తువుల నుంచి బంగారం వరకు అన్నీ ఆర్డర్ చేస్తున్నారు. వేగవంతమైన డెలివరీతో సౌకర్యం పెరిగింది. కొందరు లక్షల విలువైన కండోమ్‌లు, ఐఫోన్‌లు కొంటుంటే, మరికొందరు అర్ధ రాత్రి స్నాక్స్ ఆర్డర్ చేస్తున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ ప్రజలకు బాగా అలవాటు అయిపోయింది. చిన్న చిన్న వస్తువులతో పాటు బంగారం కూడా ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇచ్చే రోజులు వచ్చేశాయి. పలు సంస్థలు నిమిషాల్లోనే డెలవరీ చేస్తుండటంతో ముఖ్యంగా నగరవాసులు బయటి వెళ్లి షాపింగ్ చేయడాన్ని పెద్దగా ఇష్టపడటం లేదు. ఫోన్‌లో ఆర్డర్ చేస్తే చాలు కొన్ని నిమిషాల్లోనే ఫుడ్ నుంచి ఫోన్ల వరకు, బంగాళదుప్ప నుంచి బంగారం వరకు ఏదైనా సరే ఇంటికి వచ్చేస్తోంది. అయితే రాత్రి సమయాల్లో చాలా మంది ఫుడ్ ఎక్కువగా ఆర్డర్ ఇస్తారని అనుకుంటారు. కానీ లైంగిక ఆరోగ్యం కోసం చాలా మంది కండోమ్‌లను కూడా ఆన్‌లైన్‌లో తెప్పించుకుంటున్నారు. తాజా నివేదికల ప్రకారం చెన్నైకి చెందిన ఓ కస్టమర్ ఒక్క ఏడాదిలో ఏకంగా రూ.లక్ష విలువైన కండోమ్‌లను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఢిల్లీలో ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు కూడా వేగంగా పెరిగింది. ఒక కస్టమర్ ఒకే ఆర్డర్‌లో 28 ఐఫోన్‌లను ఆర్డర్ చేసినట్లు నివేదిక వెల్లడించింది, దీని ధర రూ.20 లక్షలకు పైగా ఉంది. ఢిల్లీలోని ప్రజలు తమ ఇంటి వద్దకే ఈ సౌకర్యాన్ని అందిస్తే ఇకపై పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడరని ఇది ఈ ఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ ఎల్లప్పుడూ ఆహార ప్రేమకు ప్రసిద్ధి చెందింది, ఈ ధోరణి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ప్రీమియం చాక్లెట్లు, బేకరీ వస్తువులు, ఫ్రోజెన్ స్నాక్స్, ఇన్‌స్టంట్ నూడుల్స్‌కు డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా ఢిల్లీ వాసులలో కొరియన్ వంటకాలపై బలమైన క్రేజ్ ఉంది. హాట్ చికెన్ రామెన్ వంటి వస్తువులు యువతలో ప్రత్యేక అభిమానాన్ని సంపాదించుకున్నాయి. ఢిల్లీలో రాత్రి 10 నుంచి 11 గంటల మధ్య ఆర్డర్లు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ప్రజలు చిప్స్, సాఫ్ట్ డ్రింక్స్, ప్యాకేజ్డ్ వాటర్ వంటి వస్తువులను ఆర్డర్ చేయడానికి ఇష్టపడతారు. అంటే పని, చదువు లేదా వినోదం సమయంలో అర్ధరాత్రి స్నాక్స్ తినడం ఢిల్లీ వాసులలో అలవాటుగా మారింది.

## బాస్ కాదు.. దేవుడు! ఒక్కో ఉద్యోగికి రూ.1.5 కోట్లు విలువ చేసే ప్లాట్ గిఫ్ట్‌గా ఇచ్చిన కంపెనీ!



జెజియాంగ్ గుషెంగ్ ఆటోమోటివ్ టెక్నాలజీ తన ఉద్యోగులకు రూ.1.5 కోట్ల విలువైన ప్లాట్లను బహుమతిగా ఇచ్చింది. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న వారికి, వలస కార్మికులకు గృహ వసతి కల్పించడం లక్ష్యం. రాబోయే మూడేళ్లలో 18 ఫ్లాట్‌లను అందించాలని కంపెనీ ప్రణాళిక. ఇది ఉద్యోగుల సంక్షేమం, నిబద్ధతను పెంచడంలో సహాయపడుతుంది. సాధారణంగా ఏ కంపెనీలోనైనా ఉద్యోగులకు జీతం ఇస్తుంటారు. కొన్ని కంపెనీల్లో పండగలకు బోనస్‌లు, బాగా పని చేసిన వారికి బెటర్ ఇంక్రిమెంట్లు ఇస్తుంటారు. ప్రమోషన్లు, ఆన్‌సైట్లు వంటి ఆఫర్లు కూడా ఇస్తారు. కానీ, ఓ కంపెనీ తన ఉద్యోగులకు ఏకంగా రూ.1.5 కోట్ల ప్లాట్లను గిఫ్ట్‌గా ఇచ్చింది. జెజియాంగ్ గుషెంగ్ ఆటోమోటివ్ టెక్నాలజీ తన అత్యంత విశ్వసనీయ ఉద్యోగులలో కొంతమందికి స్వంత ఇంటిని బహుమతిగా ఇవ్వాలని నిర్ణయించింది. మూడేళ్ల కాలంలో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు 18 నివాస ఫ్లాట్‌లను పంపిణీ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ఇళ్ల విలువ రూ. 1.3 కోట్ల నుండి రూ. 1.5 కోట్ల మధ్య ఉంటుంది. జెజియాంగ్ గుయోషెంగ్ ఆటోమోటివ్ టెక్నాలజీ అనేది ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలతో ప్రయోగాలు చేసే చిన్న స్టార్టప్ కాదు. ఈ ఆటోమోటివ్ కాంపోనెంట్స్ తయారీదారు 450 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. 2024లో దాదాపు 70 మిలియన్ డాలర్ల అవుట్‌పుట్ విలువను నమోదు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ కంపెనీలో చాలామంది వలస కార్మికులు, వారి కార్యాలయానికి సమీపంలో శాశ్వత గృహాలు లేవు. కంపెనీ జనరల్ మేనేజర్ వాంగ్ జియాయువాన్ ప్రకారం, పని కోసం రాష్ట్రాలకు వెళ్లే ఉద్యోగులు ఎదుర్కొనే వాస్తవాలను నిశితంగా పరిశీలించిన తర్వాత ఈ గృహనిర్మాణ కార్యక్రమాన్ని రూపొందించారు. చాలా మందికి, పారిశ్రామిక స్థావరం దగ్గర దీర్ఘకాలిక అద్దెకు తీసుకోవడం ఖరీదైనది. అందుకే వారి ?కోసం ఫ్లాట్-అలోకేషన్ పథకం రూపొందించారు. ఈ సంవత్సరం మేం ఐదు ఫ్లాట్‌లను పంపిణీ చేశాం. వచ్చే ఏడాది మరో ఎనిమిదింటిని కేటాయించాలని మేం ప్లాన్ చేస్తున్నాం, మూడు సంవత్సరాలలో మొత్తం 18 ప్లాన్ చేస్తున్నాం అని వాంగ్ చెప్పారు. ఈ ఫ్లాట్లన్నీ కంపెనీ పారిశ్రామిక స్థావరం నుండి ఐదు కిలోమీటర్ల పరిధిలోనే ఉండటం వలన రోజువారీ ప్రయాణ సమయం తగ్గుతుంది. ఉద్యోగులకు పని-జీవిత లాజిస్టిక్స్ సులభతరం అవుతుంది. ప్రతి యూనిట్ 100, 150 చదరపు మీటర్ల మధ్య ఉంటుంది, అంటే దాదాపు 1,076 నుండి 1,615 చదరపు అడుగుల వరకు ఉంటుంది.

## వడ్డీతోనే లక్షల ఆదాయం.. పోస్టాఫీస్‌లో ఈ అద్భుత స్కీమ్ గురించి తెలుసా..?




పోస్టాఫీస్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ మార్కెట్ రిస్క్ లేని ప్రభుత్వ హామీతో కూడిన అద్భుత పథకం. ప్రస్తుతం 7.7శాతం వడ్డీని అందిస్తూ ల కన్నా మెరుగైన ఆదాయాన్ని ఇస్తుంది. దీనికి పన్ను మినహాయింపు కూడా ఉంది. రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే 5 ఏళ్లలో ఎంత వస్తుంది..? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో చాలా మంది పోస్టాఫీస్ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం గ్యారెంటీ, మంచి ఆదాయం ఉండడమే దీనికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా తమ పెట్టుబడికి పూర్తి భద్రతతో పాటు మంచి రిటర్న్స్ కోరుకునే వారికి పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ ఒక వరంలా మారింది. ప్రస్తుతం ఈ పథకం ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే మెరుగైన వడ్డీని అందిస్తూ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. ప్రస్తుతం %చీూజ% పథకంపై ప్రభుత్వం 7.7 శాతం వార్షిక వడ్డీని అందిస్తోంది. ఈ పథకంలో మీరు ఒకేసారి రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే 5 సంవత్సరాల మెచ్యూరిటీ కాలం తర్వాత మీకు రూ. 14,49,035 లభిస్తాయి. అంటే కేవలం వడ్డీ రూపంలోనే మీరు రూ.4.49 లక్షల లాభాన్ని పొందుతారు. ఇందులో వడ్డీపై చక్రవడ్డీ ప్రయోజనం ఉండటం వల్ల మీ డబ్బు వేగంగా పెరుగుతుంది.

**పథకం వివరాలు..**

మీరు కనీసం రూ. 1,000 తో పెట్టుబడిని ప్రారంభించవచ్చు. గరిష్ట పెట్టుబడిపై ఎటువంటి పరిమితి లేదు. మీ స్తోమతను బట్టి ఎంతైనా డిపాజిట్ చేసుకోవచ్చు. ఈ పథకం కాలపరిమితి 5 ఏళ్లు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80%జ% కింద ఏడాదికి రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. ప్రతి ఏటా జమ అయ్యే వడ్డీని తిరిగి పెట్టుబడిగా లెక్కగట్టడం ఈ పథకంలోని ప్రత్యేకత.

**ఎవరు అర్హులు?**

ఇండియన్స్ ఎవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. సింగిల్ లేదా జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు.10 ఏళ్లు దాటిన పిల్లలు తమ సొంత పేరుతో 10 ఏళ్లలోపు పిల్లల పేరు మీద తల్లిదండ్రులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చు.

# చలికాలంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలా? ఇవి తప్పక ట్రై చేయండి!



వాతావరణంలో మార్పులు మానవ శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉన్నట్లైతే సీజనల్ వ్యాధులు కూడా వేధిస్తాయి. ముఖ్యంగా చలికాలంలో ఇమ్యూనిటీ తగ్గుతుంది. దీంతో చలి, పొడి గాలి, వైరస్‌లు వేగంగా వ్యాపిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే సులభమైన మార్పులతో మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు. డాన్స్ చేయడమంటే మీకు ఇష్టమా.. అయితే మీలో ఈ లక్షణాలు ఉన్నట్లే? శీతాకాలంలో ఇమ్యూనిటీ తక్కువగా ఉంటే అతి త్వరగా జలుబు, దగ్గు, జ్వరం, వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ తరుణంలో ఆరెంజ్, నిమ్మ వంటి విటమిన్ %జ% కలిగిన ఫ్రూట్స్(మామిడి, జామ, కివి), ఒమెగా-3 కలిగిన చేపలు, స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీస్, బ్రోకోలీ, గ్రీన్ లీవ్స్, పాలకూర, పెరుగు, బాదం , సన్‌ఫ్లవర్ గింజలు, అల్లం, వెల్లుల్లి, గుడ్లు, పప్పులు, బీన్స్, పసుపు వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుందని వైద్య నిపుణులు సూచించారు. అల్లం, వెల్లుల్లి, పసుపు శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్ తగ్గించి ఇమ్యూనిటీ పెంచుతాయి. చలికాలంలో చల్లని వాటర్‌ను పూర్తిగా అవైడ్ చేయండి. గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగండి. చలిలో నీరు తాగడం తగ్గిపోతుంది. గోరువెచ్చని నీరు జీర్ణక్రియకు, డిటాక్స్‌కు ఉపయోగకరం. చాలా మందికి 'టీ' తాగడం అలవాటు ఉంటుంది. ఈ తరుణంలో నార్మల్ 'టీ' కి బదులుగా అల్లం టీ, గ్రీన్ టీ వంటివి తీసుకోండి. రోజూ రాత్రి నిద్రకు ముందు పసుపు పాలు తీసుకోవడం వల్ల శరీరాన్ని వేడిగా ఉంచి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. అలాగే, రోజుకు 7-8 గంటలు నిద్ర పోవాలి. నిద్ర ఇమ్యూన్ సిస్టమ్‌ని రీసెట్ చేస్తుంది. చలిలో బయటకు వెళ్లడానికి ఇష్టం ఉండదు. దీంతో రోజూ వ్యాయామం చేసేవాళ్లు కూడా అలాగే పడుకుంటారు. కనుక తేలికపాటి వ్యాయామం, యోగా చేయడం ఉత్తమమని ఆరోగ్య నిపుణులు సూచించారు. చలి కాలంలో వీచే ఈదురుగాలులు శరీరంలోని ఉష్ణోగ్రతను పూర్తిగా తగ్గిస్తోంది. ఇది ఇన్ఫెక్షన్స్‌కు అవకాశం ఇస్తుంది. కాబట్టి స్వెటర్, మఫ్లర్ వంటివి ధరించాలి. చాలా మందికి చలికాలంలో ఫ్లూ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వైద్యుడి సలహా మేరకు వ్యాక్సినేషన్ తీసుకోవడం మంచిది. ఈ లక్షణాలు ఉన్నాయా? అయితే మీకు వయసు అయిపోతున్నట్టే! నోట్: పైన తెలిపిన సమాచారం ఇంటర్నెట్ నుంచి స్వీకరించబడింది. మీ అవగాహన కోసం మాత్రమే అందిస్తున్నాం. ఏమైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించగలరు. 'దిశ' దీనిని ధృవీకరించలేదు.

# మెలటోనిన్ సప్లిమెంట్ల వాడకం.. గుండె వైఫల్యానికి దారితీయొచ్చు!





టెన్షన్స్ పెరిగిపోతున్నాయనో, నిద్ర పట్టడం లేదనో కొందరు మెలటోనిన్ సప్లిమెంట్లు వాడుతుంటారు. దీనివల్ల ప్రశాంతంగా నిద్రపోవచ్చునని, మైండ్ రిలాక్స్ అవుతుందని భావిస్తారు. కానీ ఇది చాలా హానికరం అంటున్నారు వైద్య నిపుణులు. మెదడులో మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపించి నిద్ర రావడానికి కారణం అయ్యే ఈ క్యాప్సూల్స్ వాడితే గుండె వైఫల్యం చెందే అవకాశముందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2025 సైటిఫిక్ సెషన్స్‌లో ప్రదర్శించిన ఒక అధ్యయనం వెల్లడించింది. ఆ వివరాలేమిటో చూద్దాం. సింగిల్స్‌కంటే మింగిల్సే ఎక్కువ..! చీటింగ్‌లకు వేదికవుతున్న డేటింగ్ యాప్స్! సైంటిఫిక్ అధ్యయనాల ప్రకారం.. మెలటోనిన్ సప్లిమెంట్లను ఏడాదికిపైగా వాడుతున్న వారిలోనే హార్ట్ ఫెయిల్యూర్స్ సంభవించే అవకాశాలు 90 % వరకు పెరుగుతున్నాయి. స్టడీలో భాగంగా యావరేజ్ ఏజ్ 56 ఏండ్లున్న 1,31,000 మంది నిద్రలేమి రోగుల హెల్త్ డేటాను నిపుణులు పరిశీలించారు. వీరిలో సుమారు 65,000 మంది కనీసం ఒక సంవత్సరం పాటు మెలటోనిన్ మాత్రలు వాడారు. అయితే వీటిని వాడని వారితో పోల్చితే, దీర్ఘకాలం వాడిన వారిలో 5 సంవత్సరాల్లో గుండె వైఫల్యం వచ్చే ప్రమాదం 90 శాతం ఎక్కువగా ఉందని, కనీసం 90 రోజుల వ్యవధితో రెండు సార్లు ప్రిస్క్రిప్షన్ తీసుకున్న వారిలో రిస్క్ 82 శాతం ఎక్కువగా కనిపించిందని పరిశోధకులు వెల్లడించారు. అంతేకాకుండా మెలటోనిన్ సప్లిమెంట్లు వాడుతున్న వ్యక్తులు గుండె వైఫల్యం కారణంగా ఆస్పత్రిలో చేరే అవకాశం 3.5 రెట్లు అధికంగా ఉంటున్నదని అధ్యయనాలు సూచిస్తున్నాయి. వైద్య నిపుణులను సంప్రదించకుండా, వారి సలహాలు లేకుండా మెలటోనిన్ మాత్రలు వాడకూడదని పేర్కొంటున్నాయి. లిగమనిక పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

# వింటర్ లో ఆటోఇమ్యూన్ సమస్యలు ఎందుకు పెరుగుతాయి..? నివారణ మార్గాలు ఏమిటి..?



ప్రకృతి అందంగా, ఆహ్లాదకరంగా ఉండే చలికాలం కొందరికి మాత్రం కష్టాలను తీసుకొస్తుంది. ముఖ్యంగా 'ఆటో ఇమ్యూన్' వ్యాధులతో బాధపడే వారికి ఈ చలికాలం అదనపు సవాలుగా మారుతుంది. చలి పెరిగే కొద్దీ ఈ వ్యాధుల లక్షణాలు తీవ్రమవడం, కీళ్ల నొప్పులు, వాపులు ఎక్కువ కావడం సాధారణంగా చూస్తుంటాం. అసలు చలికాలంలో ఈ సమస్యలు ఎందుకు పెరుగుతాయి? వాటిని ఎలా నివారించవచ్చో నిపుణులు ఏం చెప్తున్నారో చూద్దాం.. ఇది కూడా చదవండి..అధిక బరువు తగ్గాలంటే రోజుకి ఎన్ని క్యాలరీలు బర్న్ అవ్వాలి..? ఇది కూడా చదవండి.. బరువు తగ్గడం కోసం 'ఫేక్ ఫాస్టింగ్' ఉపయోగపడుతుందా..? ఇది కూడా చదవండి.. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవడానికి ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి..? చలికాలంలో లక్షణాలు తీవ్రమవడానికి కారణాలు.. ఆటోఇమ్యూన్ వ్యాధులలో, మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకరమైన కణాలనే శత్రువులుగా భావించి దాడి చేస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ సోరియాసిస్ లూపస్ థైరాయిడ్ సమస్యలు వంటివి ఈ కోవకే చెందుతాయి. చలికాలంలో ఈ లక్షణాలు పెరగడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి: చలి పెరిగే కొద్దీ రక్తనాళాలు కుంచించుకుపోతాయి. దీనివల్ల కీళ్ళు, కండరాలకు రక్త ప్రసరణ తగ్గి, కీళ్లలో నొప్పి బిగుతు వాపు పెరుగుతాయి. చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల మన శరీరంలో విటమిన్-డి ఉత్పత్తి తగ్గుతుంది. రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది తగ్గడం వల్ల ఆటోఇమ్యూన్ ప్రతిస్పందనలు పెరిగే అవకాశం ఉంది. చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. ఇలాంటి ఇన్ఫెక్షన్లు ఆటోఇమ్యూన్ వ్యాధులు మరింత ఉగ్రరూపం దాల్చడానికి కారణం కావచ్చు. తక్కువ పగటి వెలుతురు వల్ల కొందరిలో 'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్' లేదా నిరాశ వంటివి పెరగవచ్చు. ఒత్తిడి అనేది ఆటోఇమ్యూన్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. చలికి బయటకు వెళ్లడానికి ఇష్టపడక, ఇంట్లోనే ఉండిపోవడం వల్ల వ్యాయామం తగ్గి, కీళ్ల బిగుతు, బరువు పెరగడం వంటి సమస్యలు ఎక్కువ అవుతాయి. పాటించాల్సిన ముఖ్య చిట్కాలు.. చలికాలంలో ఆటోఇమ్యూన్ లక్షణాలను అదుపులో ఉంచుకోవడానికి మీరు మీ జీవనశైలిలో కొన్ని ముఖ్య మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వెచ్చదనం, విశ్రాంతి.. ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా స్వెటర్లు, మఫ్లర్లు, చేతి తొడుగులు ధరించండి. ముఖ్యంగా కీళ్ళనువెచ్చగా ఉంచడం ముఖ్యం. నొప్పి, బిగుతు ఎక్కువగా ఉన్న కీళ్లపై వేడి పట్టీ లేదా హీటింగ్ ప్యాడ్‌ను ఉపయోగించడం ఉపశమనం కలిగిస్తుంది. ప్రతిరోజూ వేడి నీటి స్నానం చేయడం వల్ల కండరాలు రిలాక్స్ అయ్యి, కీళ్ల బిగుతు తగ్గుతుంది. ఆహారం, పోషకాలు.. విటమిన్-డి వైద్యుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకోవాలి. రోజూ కొంత సమయం సూర్యరశ్మికి కేటాయించాలి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్‌లు వంటి ఒమేగా-3 ఎక్కువగా ఉండే ఆహారం వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించినా, డీహైడ్రేషన్ పెరగకుండా ఉండేందుకు గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగాలి. ఆకుకూరలు, బెర్రీలు, పసుపు, అల్లం వంటి వాపును తగ్గించే ఆహారాలు తీసుకోవడం ఉత్తమం. వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ.. తేలికపాటి యోగా, స్ట్రెచింగ్ లేదా ఇంట్లోనే చేయగలిగే వ్యాయామాలు చేయండి. ఇది కీళ్ల కదలికను మెరుగుపరుస్తుంది. ధ్యానం శ్వాస వ్యాయామాలు ) లేదా మీకు ఇష్టమైన పనుల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి పెరగడం లక్షణాలను మరింత తీవ్రం చేస్తుంది. రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ 7-8 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరం. మీ లక్షణాలు ఆకస్మాత్తుగా తీవ్రమైతే, పెరిగిన నొప్పి, వాపు, జ్వరం వంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే మీ రుమటాలజిస్ట్ లేదా సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించాలి. ఇది కూడా చదవండి..జీవ గడియారాన్ని వెనక్కి తిప్పే శాస్త్రీయ మార్గాలు..?ఇది కూడా చదవండి..రాత్రి 9 గంటల తర్వాత డిన్నర్ చేయడం వల్ల కలిగే నష్టాలు ఇవే....? ఇది కూడా చదవండి..రోజూ బెల్లం తింటే బరువు పెరుగుతారా..? గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# మొబైల్ ఫోన్‌ను చెవికి ఆనించి మాట్లాడుతున్నారా? బ్రెయిన్ ట్యూమర్ రావచ్చు..!



ప్రస్తుతం ప్రతీ ఒక్కరు మొబైల్‌ఫోన్ వాడుతున్నారు. కొందరైతే గంటల తరబడి మాట్లాడుతుంటారు. అయితే ఇలా చేయడం మీ ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజుకు 15 నిమిషాలు చెవికి దగ్గరగా పెట్టుకొని ఫోన్ మాట్లాడేవారిలో పదేండ్ల తర్వాత బ్రెయిన్ ట్యూమర్స్ పెరిగే అవకాశం ఉందని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఆంకాలజీ లో పబ్లిషైన ఒక అధ్యయనం పేర్కొన్నది. అలాగే క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుందని పరిశోధకులు కనుగొన్నారు. అయితే ఇయర్‌ఫోన్ లేదా హెడ్‌ఫోన్ వాడితే ఈ రిస్క్ అంత ఉండకపోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. సింగిల్స్‌కంటే మింగిల్సే ఎక్కువ..! చీటింగ్‌లకు వేదికవుతున్న డేటింగ్ యాప్స్! చెవికి దగ్గరగా, తల భాగంలో ఫోన్‌ను ఎక్కువసేపు ఉంచి మాట్లాడటం వల్ల దాని నుంచి వెలువడేరేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ మెదడు కణాలపై ప్రభావం చూపి, దీర్ఘకాలంలో బ్రెయిన్ ట్యూమర్ డెవలప్ అయ్యేందుకు దారితీస్తుంది. ముఖ్యంగా గ్లియోమా (%స్త్రశ్రీఱశీఖ%), అలాగే అకౌస్టిక్ న్యూరోమా అనే రెండు రకాల మెదడు కణితులు దీర్ఘకాలిక ఫోన్ వాడకంతో సంబంధం కలిగి ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. ఈ పరిశోధనలో నిపుణులు పరిశీలించినప్పుడు రోజుకు 15 నిమిషాలకు పైగా ఫోన్‌ను తలకు ఆనించి మాట్లాడినవారిలో, అలా మాట్లాడని వారితో పోలిస్తే గ్లియోమో, అకౌస్టిక్ న్యూరోమా కణాలు చాలా ఎక్కువగా కనిపించాయి. మొబైల్ ఫోన్‌ల నుంచి వెలువడే రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ ఇందుకు కారణమని రీసెర్చర్స్ అంటున్నారు. కాబట్టి హెడ్‌ఫోన్స్, స్పీకర్ ఫోన్ లేదా ఇయర్‌ఫోన్స్ వాడటం, ఫోన్‌ను తలకు అడ్డం పెట్టకుండా, చెవి దగ్గరగా పెట్టుకొని గంటల తరబడి మాట్లాడటం మంచిది కాదంటున్నారు నిపుణులు. రెండు మూడు నిమిషాలకంటే ఎక్కువసేపు మాట్లాడకపోవడం మంచిదని, ఒకవేళ ఎక్కువసేపు మాట్లాడాల్సి ఉంటే 5 నిమిషాలకోసారి కట్ చేసి కాసేపు గ్యాప్ ఇచ్చి మాట్లాడాలని సూచిస్తున్నారు. డాన్స్ చేయడమంటే మీకు ఇష్టమా.. అయితే మీలో ఈ లక్షణాలు ఉన్నట్లే? వివిధ అధ్యయనాలు ఏం చెబుతున్నాయి? ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో జరిగిన అతిపెద్ద అధ్యయనం ఇది. రోజుకి 30 నిమిషాలు, 10 సంవత్సరాలకు పైగా ఫోన్ చెవికి అడ్డం పెట్టి మాట్లాడిన వారిలో గ్లియోమా రిస్క్ 40% పెరిగింది. చిన్న పిల్లలకు ప్రీ స్కూల్ అవసరమా? తల్లిదండ్రులు తప్పక ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే! గ్రూప్ అధ్యయనాలు (స్వీడన్, 1997-2019) : బలమైన రేడియేషన్ ఉన్న పాత 2%+/3+% ఫోన్లు వాడిన వారిలో గ్లియోమా రిస్క్ 3 రెట్లు, అకౌస్టిక్ న్యూరోమా రిస్క్ 3 నుంచి 5 రెట్లు పెరిగింది. ఎక్కువగా ఫోన్ వాడే వారిలో గ్లియోమా, మెనింజియోమా రిస్క్ 2 నుంచి 3 రెట్లు ఎక్కువగా కనిపించింది. చలికాలంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలా? ఇవి తప్పక ట్రై చేయండి! (బ్రిటన్, 2019) ఎలాంటి రిస్క్ పెరగలేదని చెప్పింది (కానీ ఈ అధ్యయనంలో సగటు ఫోన్ వాడకం చాలా తక్కువ %-% రోజుకి కొన్ని నిమిషాలు మాత్రమే). లిడెన్మార్క్ కోహర్ట్ స్టడీ (2020) %-% రిస్క్ పెరగలేదని చెప్పింది (కానీ డేటా మొబైల్ కంపెనీల నుంచి తీసుకున్నారు. ఎవరు ఎంతసేపు చెవికి అడ్డం పెట్టి మాట్లాడారో కచ్చితంగా తెలియదు). (ఇటలీ, 2018) %-% చాలా తక్కువ మోతాదు రేడియేషన్‌తోనే ఎలుకల్లో హృదయ ష్వాన్నోమా కనిపించింది. (2025 వరకు ప్రిలిమినరీ ఫలితాలు) : 2.5 లక్షల మందిపై 10o సంవత్సరాలు జరుగుతున్న అతిపెద్ద ఆధునిక అధ్యయనం. ఇప్పటివరకు గ్లియోమా రిస్క్‌లో స్పష్టమైన పెరుగుదల కనిపించలేదు. కానీ అకౌస్టిక్ న్యూరోమా కేసులు కొంచెం ఎక్కువగా ఉన్నాయి. అంటే ఇక్కడ కొన్ని అధ్యయనాలు రిస్క్ కచ్చితంగా పెరుగుతుందని చెప్పగా, మరికొన్ని "స్పష్టమైన ఆధారం లేదు" అని చెబుతున్నాయి. కానీ ఎక్కువ కాలం, ఎక్కువసేపు చెవికి అడ్డం పెట్టి మాట్లాడే వారిలోనే రిస్క్ ఎక్కువగా కనిపిస్తోంది.

# తరచూ నోటి పుండ్లతో బాధపడుతున్నారా? - ఈ టిప్స్ పాటిస్తే సహజంగానే అదుపులో!

## నోటి అల్సర్లకు విరుగుడు ఇవి - ఏఏ జాగ్రత్తలు పాటించాలో వివరిస్తున్న నిపుణులు!



విటమిన్ లోపం, ఒత్తిడి, నిద్రలేమి, నెలసరి సమయంలో హార్మోన్లలో వచ్చే మార్పులు, వివిధ రకాల వైరల్-బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు ఇవన్నీ చాలా మందిలో నోటి అల్సర్లకు కారణమవుతుంటాయి. కొందరిలో ఒంట్లో వేడి చేయడం వల్ల కూడా ఈ సమస్య తలెత్తుతుంది. ఇలా కారణమేదైనా నోటి అల్సర్ల వల్ల విపరీతమైన నొప్పితో పాటు కనీసం నీరు కూడా తాగడానికి కూడా ఇబ్బంది పడుతుంటాం. అయితే ఈ సమస్యకు మన వంటింట్లోనే పరిష్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! తులసి ఆకులు : తులసి మొక్కతో ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలున్నాయి. వివిధ రకాల అలర్జీలను తగ్గించడంలో ఈ ఆకులు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇందులో నోటి అల్సర్లను తగ్గించే లక్షణం కూడా ఉందంటున్నారు నిపుణులు. రోజుకు నాలుగైదు సార్లు కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల సులభంగా ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు. ఈ ఆకులను నమిలేటప్పుడు వాటికి కొన్ని నీళ్లు కూడా జతచేస్తే, ఆ ద్రావణం నోరంతా వ్యాపించి, సమస్యను త్వరగా తగ్గిపోతుందని సూచిస్తున్నారు. ఇందులో యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ-ఆక్సిడెంట్, ఇమ్యునో-మాడ్యులేటరీ లక్షణాల కారణంగా, తులసి వివిధ నోటి రుగ్మతల చికిత్సలో ఆశాజనకమైన మూలికగా ఉంటుందని %×త్వతీఅఫఅశీఖుశ్రీ



ప్రచురించింది. ఆహారపదార్థాలకు అదనపు రుచిని తేవడం, చర్మంపై గాయాలను మాన్పడమే కాకుండా నోటి అల్సర్లను తగ్గించడంలోనూ తేనె సమర్థంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అల్సర్ల సమస్య ఎక్కువగా ఉన్నచోట తేనెను రాస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇందులోని యాంటీమైక్రోబియల్ గుణాల కారణంగా అల్సర్లను కలిగించే బ్యాక్టీరియా త్వరగా నశిస్తుందని పేర్కొంటున్నారు. తేనెలోని సహజగుణాలు నోటి లోపల తేమ ఉండేలా చేసి, అల్సర్ల వల్ల పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయని తెలియజేస్తున్నారు. తేనెను ఉపయోగించి, అల్సర్ల నుంచి మరింత త్వరిత ఉపశమనం పొందాలంటే, దానికి చిటికెడు పసుపు కలిపితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆఫ్తస్? నోటి పూతలతో బాధపడుతున్న పిల్లల సమూహంలో తేనె ప్రభావవంతమైన, సురక్షితమైన చికిత్సా ఏజెంట్‌గా కనుగొనబడిందని ప్రచురించింది. శరీరంలో కనిపించే ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తున్నారా? - ముప్పు తప్పదంటున్న నిపుణులు! ప్రకృతిసిద్ధంగా ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో కొబ్బరిది కీలకస్థానం. నోటి అల్సర్లతో బాధపడేవారు సమస్య ఉన్న చోట కాస్త కొబ్బరి నూనెను రాస్తే ఉపశమనాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. అలాగే ఎండుకొబ్బరి ముక్కలను నమిలినా, అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం పొందచ్చని చెబుతున్నారు. ఇక లేత కొబ్బరిబోండం నీళ్లు ఎక్కువసార్లు తీసుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గి, అల్సర్ల సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుందని పేర్కొంటున్నారు. గసగసాలు : శరీరంలోని వేడిని తగ్గించడంలో గసగసాలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. నోట్లో అల్సర్లు ఇబ్బంది పెట్టడానికి అధిక వేడే కారణమంటున్నారు నిపుణులు. అందుకే ఈ సమస్యను తగ్గించుకోవడానికి గసగసాలు చక్కటి ప్రత్యామ్నాయం అని సూచిస్తున్నారు. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. నోటి అల్సర్ల నుంచి తక్షణ ఉపశమనానికి సమస్య ఉన్న చోట ఐస్ ముక్కలతో మర్దన చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అల్సర్?తో ఇబ్బంది పడుతున్నవారు? తరచూ లవంగాలు నమిలితే, ఆ ఘాటుకు సమస్య సులభంగా పరిష్కారమవుతుందంటున్నారు. దీనికి బదులు లవంగం నూనెను కూడా సమస్య ఉన్న చోట అప్లై చేయచ్చని సూచిస్తున్నారు. అలాగే, గోరువెచ్చని నీటితో నోటిని వీలైనన్ని ఎక్కువసార్లు పుక్కిలించాలని సలహా ఇస్తున్నారు. ఇలా చేస్తే అల్సర్ల కారణంగా ఎదురయ్యే మంట, నొప్పి నుంచి తక్షణ ఉపశమనం పొందచ్చని పేర్కొంటున్నారు. మజ్జిగను ఎక్కువగా తీసుకుంటే నోటి అల్సర్ల సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చని అంటున్నారు. లేకపోతే సమస్య ఉన్నచోట నెయ్యిని రాసినా మంచి ఫలితాన్ని పొందవచ్చని తెలియజేస్తున్నారు. ఏదైనా ఆహారం తీసుకున్న తర్వాత నోటిని శుభ్రం చేసుకోవాలని, లేదంటే నోట్లో మిగిలిపోయిన ఆహారపదార్థాల నుంచి వెలువడే ఆమ్లాలు నోటి అల్సర్ల సమస్యకు కారణమవుతాయని చెబుతున్నారు. రోజుకు కనీసం రెండుసార్లు పళ్ళు తోముకోవడం, రోజుకు ఒకసారి ఫ్లాస్ చేసుకోవాలని %ఎవస్రశ్రీఅఅవజూశ్రీబం% అధ్యయనం పేర్కొంది. అలాగే, ప్రతి మూడు నెలలకోసారి టూత్‌బ్రష్‌ను మార్చడం వల్ల నోటి అల్సర్ల సమస్య రాకుండా జాగ్రత్తపడచ్చని నిపుణులు సూచిస్తున్నారు

సాధారణంగా శరీరంలో 'విటమిన్ బి12' శాతం తగ్గిపోతే నోటి అల్సర్లు వస్తాయని, కాబట్టి డాక్టర్లు సలహా మేరకు విటమిన్ బి12 సప్లిమెంట్స్ వేసుకోవడం, ఈ విటమిన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. 'విటమిన్ సి' పుష్కలంగా లభించే వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇలాంటి అల్సర్లకు చెక్ పెట్టచ్చని అంటున్నారు. నోటి అల్సర్ల సమస్యతో బాధపడుతున్నప్పుడు టీ, కాఫీలకు ఎంత దూరంగా ఉంటే అంత మేలని సలహా ఇస్తున్నారు. శరీరంలో ఎసిడిటీని ఎక్కువ చేసే మాంసాహారానికి కొద్దిరోజులు దూరంగా ఉంటే ఈ సమస్య త్వరగా నయమవుతుందని తెలియజేస్తున్నారు. పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా



తీసుకోవడం వల్ల నోటి అల్సర్ల సమస్య త్వరగా తగ్గుముఖం పడుతుందని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఊపిరితిత్తుల క్యాన్సర్ కు కారణాలు.. లక్షణాలు, నివారణ పద్ధతులు..

ఊపిరితిత్తుల క్యాన్సర్ ఒక తీవ్రమైన సమస్య, వాయు కాలుష్యం ఒక ప్రధాన ప్రమాద కారకం. చిన్న దుమ్ము కణాలు, హానికరమైన రసాయనాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణమవుతాయి. ఢిల్లీ-ఎన్ సి ఆర్ వంటి కలుషిత ప్రాంతాలలో నివసించే ధూమపానం చేయని వారు సైతం ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారు. ఇది కూడా చదవండి.. వరల్డ్ డైజెస్టివ్ హెల్త్ డే ఎలా మొదలైంది..?ఇది కూడా చదవండి.. వాక్సిన్ గురించి వాస్తవాలు- అవాస్తవాలు.. ఇది కూడా చదవండి.. ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ అంటే ఏమిటి..? ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి ఏమి చేయాలి..? వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలను పీడిస్తున్న తీవ్రమైన వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది దీని బారిన పడుతున్నారు. చాలామంది తమ ప్రాణాలను కూడా కోల్పోయారు. సంవత్సరాలుగా, ధూమపానం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన కారణమని ప్రజలు భావించారు, కానీ ఇప్పుడు ఇతర కారణాలు ఉన్నాయి. ఈ వ్యాధికి మరో ప్రమాదకరమైన కారణం మనం పీల్చే గాలి అని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. భారతదేశంలో, ముఖ్యంగా మెట్రో నగంలు,పారిశ్రామిక ప్రాంతాలలో, వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకంగా మారింది, ధూమపానం చేయని వారికి కూడా పొల్యూషన్ మరింత ప్రమాదకరమైనది.. ఎందుకంటే ఇది కనిపించదు. మనం దానిని చూడలేము, కానీ ప్రతి శ్వాసతో అది మన ఊపిరితిత్తులలోకి ప్రవేశిస్తుంది. వాయు కాలుష్యం ఎందుకు ప్రమాదకరం..?వాయు కాలుష్యం అనేది చాలా చిన్న ధూళి కణాలు నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ , సేంద్రీయ సమ్మేళనాలు అని పిలువబడే రసాయనాలు వంటి హానికరమైన పదార్థాల మిశ్రమం అని వివరిస్తున్నారు. ఈ కణాలు చాలా చిన్నవిగా ఉంటాయి, అవి మన శరీరంలోని సహజ




రక్షణలను సైతం చొచ్చుకుపోయి ఊపిరితిత్తులలోకి వెళతాయి. విషపూరిత గాలి క్యాన్సర్‌కు ఎలా కారణమవుతుంది..?విషపూరిత గాలి రక్తప్రవాహంలోకి కూడా ప్రవేశించగలదు. ఒకసారి పీల్చిన తర్వాత, అది వాపు, నష్టాన్ని కలిగిస్తుంది. మన కణాలలోని డిఎన్ఏ కు అంతరాయం కలిగిస్తుంది. కాలక్రమేణా ఇది క్యాన్సర్‌కు దారితీస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థబహిరంగ వాయు కాలుష్యం, సూక్ష్మ కణ పదార్థాన్ని గ్రూప్ 1 క్యాన్సర్ కారకాలుగా ప్రకటించింది, అంటే అవి పొగాకు ,ఆస్బెస్టాస్ లాగా ప్రమాదకరమైనవి.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంది..?భారతదేశం, ఇతర ప్రాంతాలలోనూ ముఖ్యంగా ఢిల్లీ-ఎన్ సి ఆర్ వంటి కాలుష్య ప్రాంతాలలో, ధూమపానం చేయకుండా ఎక్కువ మంది ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు వెల్లడించాయి. కలుషితమైన గాలిని ఎక్కువసేపు పీల్చడం వల్ల రోజూ సిగరెట్లు కాల్చినంత హానికరం అని వైద్యులు మరింత వివరిస్తున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు ఎందుకంటే వారి ఊపిరితిత్తులు చిన్నవిగా ఉంటాయి. వారు ఎక్కువసేపు కలుషితమైన గాలిని పీల్చుకుంటారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు.. నిరంతర దగ్గు, స్వల్ప శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో అసౌకర్యం,అసాధారణ అలసట వంటివి కనిపిస్తే చాలామంది తరచుగా ఈ ప్రారంభ లక్షణాలను విస్మరిస్తారు. ఒక్కోసారి కాలుష్యం వల్ల కలిగే అలెర్జీలుగా భావిస్తారు. అయితే, ఈ లక్షణాలు ఎక్కువ కాలం కొనసాగితే, వాటిని విస్మరించకూడదు. ఊపిరితిత్తులను ఎలా రక్షించుకోవాలి..? గాలి నాణ్యత సూచిక ని ప్రదర్శించే యాప్‌లను ఉపయోగించి గాలి నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయటికి వెళ్లకూడదు. హానికరమైన కణాలను నిరోధించడానికి 95 మాస్క్ ధరించాలి. ఎయిర్ ప్యూరిఫైయర్‌ని ఉపయోగించడం, ధూమపానం లేదా ధూపం వేయడం, కాలుష్య స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు కిటికీలు తెరవడం ద్వారా ఇంట్లో గాలిని శుభ్రంగా ఉంచవచ్చు. ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసే సిట్రస్ పండ్లు, ఆకు కూరలు, పసుపు, డ్రై ఫ్రూట్స్ వంటి ఆహారాలు తినాలి, ఇవి యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండడమే కాకుండా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే, ధూమపానం చేయకపోయినా, క్రమం తప్పకుండా ఊపిరితిత్తుల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఇది కూడా చదవండి..మెంటల్ స్ట్రెస్ తగ్గించే ఆరోగ్యకరమైన నియమాలు ఇది కూడా చదవండి.. టాటూ వేయించుకున్న వాళ్లు రక్తదానంచేయకూడదా..? ఇది కూడా చదవండి..టాటూస్ తో 29శాతం స్కిన్ క్యాన్సర్ ముప్పు..ఇది కూడా చదవండి.. వరల్డ్ డైజెస్టివ్ హెల్త్ డే ఎలా మొదలైంది..? ఇది కూడా చదవండి.. వాక్సిన్ గురించి వాస్తవాలు- అవాస్తవాలు.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# టాక్సిక్ పై అంచనాలను పెంచేసిన రుక్మిణి



కన్నడ రాక్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ భారీ స్థాయిలో రూపొందుతున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ రీసెంట్ గా ఈ సినిమా వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి. వాయిదా వార్తలపై క్లారిటీ ఇచ్చిన టాక్సిక్ టీమ్ అయితే ఈ వార్తలను ఖండిస్తూ తమ సినిమా కచ్చితంగా మార్చి 19నే రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పడంతో టాక్సిక్ రిలీజ్ విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? మునుపెన్నడూ ఇండియన్ సినిమాలో చూడని రీతిలో.. టాక్సిక్ లో రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా వెల్లడించనప్పటికీ రీసెంట్ గా ఈ విషయమై రుక్మిణి ఓ హింట్ ఇచ్చారు. తాజాగా ఇన్‌స్టాలో ఫ్యాన్స్ తో ఇంటరాక్ట్ అయిన రుక్మిణి టాక్సిక్ మూవీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను షేర్ చేసుకోవడంతో పాటూ ఆ సినిమాను తెగ పొగిడేశారు. ఇప్పటివరకు కన్నడ, ఇండియన్ సినిమాలో చూడని విధంగా టాక్సిక్ రూపొందుతుందని, గీతూ ఈ మూవీని చాలా పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని చెప్పుకొచ్చారు. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? సినిమాలో నటించే ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు సహజంగానే సగటు చిత్రంపై అంచనాలు పెరుగుతాయి. అందులోనూ రుక్మిణి లాంటి టాలెంటెడ్ నటి ఈ విషయాన్ని చెప్పడంతో టాక్సిక్ లో ఆడియన్స్ ను అంతగా ఎట్రాక్ట్ చేసే విషయమేంటో చూడ్డానికి ఆడియన్స్ చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేసి, తారా సుతారియా కీలకపాత్రల్లో నటిస్తుండగా, కెవిఎన్ ప్రొడక్షన్స్ టాక్సిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.

**ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు.**






# పెద్ది వీడియో సాంగ్: చికిరి చికిరి.. చరణ్ స్టెప్పుల కోసం మళ్ళీ మళ్ళీ చూసేలా..

**తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే..**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'పెద్ది'. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమా ఆల్బమ్‌పై మొదటి నుంచి గై రేంజ్ లో అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి "చికిరి చికిరి" అంటూ సాగే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మరి ఈ పాట ఆ అంచనాలను అందుకుందా లేదా అనే వివరాల్లోకి వెళితే.. ఈ పాటను మేకర్స్ రూరల్ బీట్స్, పాన్ వరల్డ్ వైబ్.. అంటూ ఆసక్తికరంగా ప్రమోట్ చేశారు. అంటే, పక్కా పల్లెటూరి సంగీతానికి, అంతర్జాతీయ స్థాయి ఫీల్‌ను జోడించారన్నమాట. ఈ పాట ద్వారా 'పెద్ది' ప్రపంచం ఎంత పచ్చిగా, వాస్తవికంగా ఉండబోతుందో బుచ్చిబాబు ఒక చిన్న జలక్ ఇచ్చారు. పాట వినగానే ఇది రెగ్యులర్ కమర్షియల్ బీట్ కాదని అర్థమవుతుంది. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? "ఆ చంద్రుల్లో ముక్క.. జారిందే దీనక్క.. నా ఒళ్ళంతా ఆడిందే తైతక్కా" అంటూ బాలాజీ రాసిన సాహిత్యం చాలా రూటెడ్‌గా, కాస్త వింతగా అనిపిస్తుంది. ఇలాంటి పక్కా జానపద స్టైల్ పాటకు మోహిత్ చౌహాన్ లాంటి సాఫ్ట్, మెలోడీ వాయిస్ ఉన్న సింగర్‌ను ఎంచుకోవడం ఏ.ఆర్. రెహమాన్ చేసిన పెద్ద ప్రయోగం. ఈ పాట వినగా వినగా నచ్చే 'స్లో పాయిజన్' తరహా ట్యూన్‌లా ఉందని మరికొందరు అంటున్నారు. ముఖ్యంగా విజువల్స్ మాత్రం ఫ్యాన్స్‌కు అసలైన ట్రీట్. రామ్ చరణ్ పూర్తి మేకోవర్‌తో, గడ్డం, పొడవాటి జుట్టుతో చాలా రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపించారు. ముఖ్యంగా జానీ మాస్టర్ కొరియోగ్రఫీకి చరణ్ వేసిన ఎనర్జిటిక్ స్టెప్స్, ఆయన బాడీ లాంగ్వేజ్ పాటను విజువల్‌గా మరో స్థాయికి తీసుకెళ్లాయి. చరణ్ డ్యాన్స్ కోసమే ఈ పాటను మళ్లీ మళ్లీ చూసేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? హీరోయిన్ జాన్వీ కపూర్ కూడా పల్లెటూరి గెటప్‌లో, లంగావోణీలో అందంగా కనిపించింది. రత్నవేలు సినిమాటోగ్రఫీ ఆ పల్లెటూరి వాతావరణాన్ని, కొండల నడుమ లొకేషన్లను అద్భుతంగా బంధించింది. రెహమాన్, మోహిత్ చౌహాన్‌లను పియానోతో చూపించిన షాట్స్ పాన్ వరల్డ్ వైబ్‌ను సూచిస్తున్నాయి. ఫైనల్ గా, 'చికిరి చికిరి' పాట.. ఆడియో పరంగా ఒక ప్రయోగం అయితే, విజువల్స్ పరంగా ముఖ్యంగా చరణ్ డ్యాన్స్ ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకునేలా ఉంది. ఇక ఈ చిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది.




# ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..?

ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమా విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టే అయితే మేకర్స్ నుంచి అఫీషియల్ అప్డేట్ రావాలి. ఇక ఈ సినిమాలో రుక్మిణి వసంత్ నటించడం సినిమాకు మరో హైలెట్ అయ్యేలా ఉంది. ఈమధ్య సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా సరే రుక్మిణి హడావిడి కనిపిస్తుంది. కాంతారా చాప్టర్ 1 లో ఆమె లుక్స్ అదిరిపోయాయి. అందుకే డ్రాగన్ కి అమ్మడు కలిసి వచ్చే అంశం అయ్యేలా ఉంది. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి.. ఇక డ్రాగన్ సినిమాను రెండు భాగాలుగా చేస్తారనే టాక్ ఉంది. ఎన్టీఆర్ ఈ రెండు పార్ట్ లను ఒకేసారి ఫినిష్ చేసే ప్లానింగ్ లో ఉన్నారట. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ఈ ఇద్దరు చాలా పెద్ద స్కెచ్ తోనే వస్తున్నారట. డ్రాగన్ రెండు భాగాలు చాలా తక్కువ టైంలోనే రిలీజ్ చేసేలా చూస్తున్నారట. ఐతే డ్రాగన్ 2 కోసం తొందరపడుతున్న తారక్ దేవర 2 ని మర్చిపోయాడా ఏంటంటూ సోషల్ మీడియాలో చర్చిస్తున్నారు. కొరటాల శివ డైరెక్షన్ లో దేవర 1 అనుకున్న రేంజ్ సక్సెస్ కాకపోయినా ఓకే అనిపించుకుంది. ఐతే ఇప్పుడు డ్రాగన్ 2 అంటున్నారు.. మరి దేవర 2 పరిస్థితి ఏంటంటూ ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఐతే డ్రాగన్ మొదటి రెండు పార్ట్ లకు సంబంధించి ఒకేసారి పని పూర్తి చేస్తున్నాడట ఎన్టీఆర్. కేవలం పార్ట్ 1 రిలీజై సూపర్ హిట్ అయితే అదే వేడి మీద ఏమాత్రం లేట్ చేయకుండా డ్రాగన్ 2 వదులుతారట. ఎస్ఎస్ఎంబి 29 నుండీ పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ రిలీజ్! డ్రాగన్ 2 తర్వాతే దేవర 2.. ఐతే దేవర 2 ని డ్రాగన్ 2 తర్వాతే చేసేలా తారక్ ప్లానింగ్ ఉందట. ఈలోగా కొరటాల శివ సినిమాకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేసేలా చూస్తున్నారట. దేవర 2 తో ఎలాగైనా ఈసారి ఫ్యాన్స్ అంచనాలకు తగినట్టుగా చేయాలని కొరటాల శివ ఫోకస్ చేస్తున్నారట. డ్రాగన్ 2 వచ్చిన తర్వాత వెంటనే దేవర 2 కూడా సెట్స్ మీదకు తీసుకెళ్లి అది కూడా త్వరగా పూర్తి చేసి రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట.

దేవర 2, డ్రాగన్ 2 ఈ రెండు సినిమాలు కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కి ఒక స్పెషల్ ట్రీట్ అందిస్తాయని అంటున్నారు. మరి ఈ ప్లానింగ్ లో ఏది ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చూడాలి. ప్రశాంత్ నీల్ డ్రాగన్ మాత్రం సలార్ 1 ని మించి ఉండేలా చూస్తున్నారట. ఎన్టీఆర్ కి ఉన్న మాస్ ఛరిష్మాని పర్ఫెక్ట్ గా వాడుకునేలా డైరెక్టర్ ప్లానింగ్ ఉందట. ఈ సినిమాతో కచ్చితంగా బాక్సాఫీస్ లు షేక్ అవుతాయని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

# 8 ఏళ్ల నుంచి హిట్టు లేదు.. రష్మిక సినిమా అయినా గట్టెక్కిస్తుందా?




ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే అందం, అభినయం మాత్రమే సరిపోవు, కొంచెం అదృష్టం కూడా కావాలి. ఈ మాట బహుశా నటి అను ఇమ్మాన్యుయేల్‌కు సరిగ్గా సరిపోతుందేమో. చూడగానే ఆకట్టుకునే రూపం, నటనకు అవకాశం ఉన్న పాత్రలు దొరికినా.. ఆమె కెరీర్ ఎందుకో గాడిలో పడలేకపోతోంది. 2016 లో న్యాచురల్ స్టార్ నాని సరసన 'మజ్ను' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఈ మలయాళీ బ్యూటీ. ఆ సినిమాలో కిరణ్మయి పాత్రలో చక్కగా నటించి, మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. ఈమెకు ఇండస్ట్రీలో మంచి భవిష్యత్తు ఉంటుందని అందరూ అనుకున్నారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? కానీ, 'మజ్ను' తర్వాత ఆమె వేసిన అడుగులు సరైన ఫలితాన్ని ఇవ్వలేదు. 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సిజన్' వంటి సినిమాలు నిరాశపరిచాయి. ఆ తర్వాత ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'అజ్ఞాతవాసి', స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌తో 'నా పేరు సూర్య' లాంటి భారీ అవకాశాలు వచ్చాయి. దురదృష్టవశాత్తూ, ఆ రెండు భారీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫ్లాప్ అయ్యాయి. ఆ దెబ్బకు ఆమె కెరీర్ ఒక్కసారిగా వెనకపడింది. ఆ తర్వాత 'శైలజారెడ్డి అల్లుడు' ఫరవాలేదనిపించినా, 'మహా సముద్రం', 'రావణాసుర' వంటి సినిమాలు కూడా ఆమెకు ఏమాత్రం కలిసిరాలేదు. దీంతో ఆమెకు మెయిన్ హీరోయిన్‌గా అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. అప్పుడే క్లైమాక్స్ షూట్ ఏంటి జక్కన్న..? ఇలాంటి క్లిష్ట సమయంలో, ఆమె ఇప్పుడు 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రష్మిక మందన్న టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో, అను ఇమ్మాన్యుయేల్ కీలక పాత్రలో నటించింది. అయితే, ఇది మెయిన్ లీడ్ కాదు, సినిమాలో రెండో ముఖ్యమైన మహిళా పాత్ర అని స్పష్టంగా తెలుస్తోంది. కెరీర్ ఆరంభంలో అగ్ర హీరోల సరసన నటించినా దక్కని విజయం, ఇప్పుడు ఇలా సెకండ్ లీడ్‌గా చేస్తున్న పాత్రతో అయినా వస్తుందో లేదో చూడాలి. ఒక్కోసారి మెయిన్ లీడ్ కంటే.. ఇలాంటి కీలక పాత్రలే నటీనటులకు ఎక్కువ పేరు తెచ్చిపెడతాయి. మరి, 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా అను ఇమ్మాన్యుయేల్ కెరీర్‌కు ఆశించిన 'సక్సెస్' ఇస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే.





# మూడు ఐటెం సాంగ్స్.. మార్కెటింగ్ కోసమా? ఫ్లో దెబ్బతీయడానికా?




ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కిన థామ సినిమా రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకొచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుంటోంది. థామాకు మంచి వసూళ్లు దక్కుతున్నప్పటికీ ఆడియన్స్ ఈ సినిమాలోని ఓ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. థామాలో ఏకంగా మూడు ఐటెం సాంగ్స్ ఉండటంతో ఈ విషయంలో ఒక్కొక్కరు ఒక్కోలా రియాక్ట్ అవుతున్నారు. థామాలో మూడు ఐటెం సాంగ్స్ ఈ సాంగ్స్ మూవీని నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లేలా కథకు బూస్టప్ ను ఇచ్చాయా లేదా సినిమాలోని అసలు విషయాన్ని పక్కదోవ పట్టించాయా అనే దిశగా ఇప్పుడు డిస్కషన్స్ జరుగుతున్నాయి. అయితే థామాలో మూడు సాంగ్స్ ను పెట్టిన తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ డైరెక్టర్ ఆదిత్య సర్పోత్దార్, ఆ సాంగ్స్ ను కథను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడే మార్కెటింగ్ ఆస్తులుగా పరిగణించారు. ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజన్ లో పెట్టిన ఎన్టీఆర్..? ఫ్లో ను దెబ్బ తీసేలా పాటలు కానీ ఈ విషయంలో ఎవరూ డైరెక్టర్ తో ఏకీభవించడం లేదు. ఈ పాటల వల్ల సినిమాలోని హార్రర్ కామెడీ రిథమ్ మిస్ అవడంతో పాటూ ఎక్కువగా మ్యూజిక్ వైపే ఫోకస్ వెళ్లిందని ఆడియన్స్ భావిస్తున్నారు. ముంజ్య, స్త్రీ సినిమాల్లో మ్యూజిక్ కూడా కథతో కలిసిపోతుంది కానీ థామాలో సాంగ్స్ అలా కాదని, ఈ పాటలు సినిమా ఫ్లో ను దెబ్బతీశాయని, డైరెక్టర్ తీయాలనుకున్న సూపర్ నేచురల్ కథను ఈ మ్యూజిక్ బలహీనపరిచిందని ఆడియన్స్ అంటున్నారు. థామా మూవీలో బలమైన క్యాస్టింగ్ తో పాటూ మడోక్ హార్రర్ కామెడీ యూనివర్స్ లాంటి వాటితో సంబంధాలున్నప్పటికీ ఈ సినిమా వాటి ముందు వచ్చిన సినిమాల్లాగా ఎలాంటి సంచలనాలు సృష్టించలేకపోయింది. సినిమా మార్కెటింగ్ కోసం సాంగ్స్ ను ఉపయోగించాలనుకోవడంపై డైరెక్టర్ కు ఓ స్పష్టమైన అభిప్రాయమున్నప్పటికీ ఆ సాంగ్స్ మరీ మోతాదుని మించి ఉన్నాయన థామా నిరూపించింది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com